




మా కలం - సామాన్యుడి బలం

# స్వర్ణసాగరం

జాతీయ తెలుగు దినపత్రిక

ఆంధ్రప్రదేశ్ తెలంగాణ | సంపుటి : 6 | సంచిక : 51 | పేజీలు : 12 | ఎడిటర్ : డా.దామా విజయ్ కుమార్ | గురువారం 20 ఫిబ్రవరి 2025 | వెల : 2-00


# ప్రకృతి సేద్యానికి అమెరికా సంస్థల సహకారం

- దావోస్‌లో జరిగిన చర్చల్లో భాగంగా ఎపికి వచ్చిన పెగాసస్ క్యాపిటల్ అడ్వైజర్స్, ప్రొడ్యూసర్స్ ట్రస్ట్ సంస్థల ప్రతినిధులు
- ప్రకృతి వ్యవసాయంపై రైతు సాధికార సంస్థతో కలిసి పనిచేసేందుకు త్వరలో ఒప్పందం
- సాగు, ఉత్పత్తి, సాకేంతికత, మార్కెటింగ్ వంటి అంశాల్లో సాయం
- సీఎం చంద్రబాబుతో పెగాసస్ క్యాపిటల్ అడ్వైజర్స్ ట్రస్ట్ సంస్థల ప్రతినిధులు



స్వర్ణసాగరం అమరావతి

రాష్ట్ర ప్రభుత్వం ప్రకృతి వ్యవసాయాన్ని పెద్దఎత్తున ప్రమోట్ చేస్తోంది. రాష్ట్రంలో ప్రస్తుతం 5 లక్షల హెక్టార్లలో ప్రకృతి వ్యవసాయం సాగవుతోంది. 2028-29 నాటికి రాష్ట్రంలో 40 లక్షల మంది రైతులను ప్రకృతి వ్యవసాయం వైపు మళ్లించి..తద్వారా 50 లక్షల ఎకరాల్లో ప్రకృతి సేద్యం సాగయ్యేలా చూడాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ లక్ష్యాన్ని సాధించేందుకు ప్రభుత్వ ఆ దిశగా ప్రయత్నాలు చేస్తోంది. రైతు సాధికార సంస్థ ద్వారా ప్రకృతి సేద్యం వల్ల కలిగే లాభాలను రైతులకు వివరిస్తోంది. మరోవైపు ఈ రంగంలో ఉన్న అవకాశాలను విస్తృతంగా ప్రచారం చేస్తోంది. మరోవైపు రైతుకు అవసరమైన తోడ్పాటును అందించేందుకు వివిధ సంస్థలతో కలిసి పనిచేయనుంది. ఇందులో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇటీవల దావోస్ పర్యటనలో పలు సంస్థలకు రాష్ట్ర ప్రభుత్వ ఆలోచనలను వివరించారు. ప్రకృతి వ్యవసాయంలో ఎపితో కలిసి పనిచేసేందుకు రావాలని పలు సంస్థలను ఆహ్వానించారు. ఈ క్రమంలో నాడు చంద్రబాబుతో భేటీ అయిన పెగాసస్ క్యాపిటల్ అడ్వైజర్స్, ప్రొడ్యూసర్స్ ట్రస్ట్ సంస్థల ప్రతినిధులు ఎపికి వచ్చి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కలిశారు. పెగాసస్ క్యాపిటల్ అడ్వైజర్స్ ఛైర్మన్ క్రేయిగ్ కోగుట్, ఆపరేటింగ్ అడ్వైజర్ గినా మెగ్‌కార్తీ, ప్రొడ్యూసర్స్ ట్రస్ట్ సీఈవో కీత్ అగోడా ముఖ్యమంత్రితో సచివాలయంలో సమావేశం అయ్యారు. దావోస్ సమావేశానికి - మిగతా3లో



## మిర్చి రైతుల కోసం

# ఢిల్లీకి చంద్రబాబు

రైతుల లబ్ధి కోసమే ఎం.ఎస్.పి.ని ఖరారు చేయలేదు

జగన్ రాజకీయం చేయడం సరికాదు

వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు

స్వర్ణసాగరం అమరావతి

కనీస మద్దతు ధర (ఎంఎస్ పీ) ప్రకటిస్తే రైతులు నష్టపోతారు అనే ఉద్దేశ్యంతో మిర్చికి ఇప్పటి వరకూ కనీస మద్దతు ధర ప్రకటించలేదని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. బుధవారం రాష్ట్ర సచివాలయం ప్రచార విభాగంలో ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ శ్రీలంక, చైనా, మలేషియా తదితర దేశాలకు మన మిర్చి ఎగుమతి అయ్యేదని, అయితే ఆయా దేశాలు సొంతంగా మిర్చి పంట సాగు చేసుకోవడం వల్ల మిర్చి ఎగుమతులు చాలా తగ్గిపోవడం వల్ల మిర్చి రేటు తగ్గిందన్నారు. కానీ ప్రస్తుతం చైనాలో మిర్చి పంట సరిగాలేకపోవడం వల్ల మళ్లీ ఆదేశం మన మిర్చి పంటపై ఆధారపడే పరిస్థితులు - మిగతా3లో



- ఢిల్లీ ముఖ్యమంత్రి పీఠంపై వీడిన ఉత్కంఠ
- తొలిసారి ఎమ్మెల్యేను వరించిన అదృష్టం
- కలిసొచ్చిన ఆర్ఎస్ఎస్, ఏబీవీపీ నేపథ్యం
- నేడు రామ్‌లీలా మైదానంలో ప్రమాణం
- హాజరుకానున్న ప్రధాని మోదీ, బీజేపీ
- ఎన్డీయే పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు

# సీఎం రేఖా గుప్తా

న్యూఢిల్లీ

ఢిల్లీ కొత్త సీఎం ఎవరనే ఉత్కంఠ వీడింది. ఢిల్లీ ముఖ్యమంత్రిగా రేఖా గుప్తా(50) ఎంపికయ్యారు. ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల్లో ఆమె షాలిమార్ బాగ్ నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. - మిగతా3లో



# ఏపీలో రైతులు బతికే పరిస్థితి లేదు

- చంద్రబాబు ఇప్పటికైనా కళ్లు తెరవాలి
- గుంటూరు మిర్చియార్డుకు కావాలి
- రైతుల కష్టాలు తెలుసుకోవాలి
- వాళ్లకు అండగా నిలబడాలి. లేకుంటే.. రాబోయే రోజుల్లో రైతులకు అండగా వైఎస్సార్‌సీపీ ఉద్యమిస్తుంది

స్వర్ణసాగరం గుంటూరు

ఏపీలో ఏ ఒక్క రైతూ సంతోషంగా లేదని, ఈ దీనస్థితికి కూటమి ప్రభుత్వమే కారణమని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. బుధవారం గుంటూరు మిర్చి రైతులకు సంఘీభావం తెలిపిన ఆయన.. అనంతరం మీడియాతో మాట్లాడారు. కూటమి ప్రభుత్వ నిర్లక్ష్యంతో రైతులు చాలా కష్టాలు - మిగతా3లో

# ఎమ్మెల్యేల శిక్షణ తరగతులు వాయిదా



- ఎప్పుడు నిర్వహించేది తర్వాత తెలియజేస్తామని ప్రభుత్వం వెల్లడి
- ఎమ్మెల్సీ ఎన్నికల దృష్ట్యా ఈ కార్యక్రమం వాయిదా
- బడ్జెట్ సమావేశాలు ఫిబ్రవరి 24వ తేదీ నుంచి ప్రారంభం

స్వర్ణసాగరం అమరావతి

ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న నేపథ్యంలో ఎమ్మెల్యేల శిక్షణ తరగతుల కార్యక్రమం వాయిదా పడింది. దీంతో ఈ కార్యక్రమాన్ని ఎప్పుడు నిర్వహించేది తర్వాత తెలియజేస్తామని ప్రభుత్వం వెల్లడించింది. అసలు ఏపీ బడ్జెట్ సమావేశాలు.. ఫిబ్రవరి 24వ తేదీ నుంచి ప్రారంభంకానున్నాయి. ఆ క్రమంలో రెండు రోజుల ముందు అంటే.. ఫిబ్రవరి 22, 23 తేదీల్లో ఎమ్మెల్యేలకు శిక్షణ తరగతులు నిర్వహించాలని అసెంబ్లీ స్పీకర్ సీహెచ్ అయ్యన్నపాత్రుడు నిర్ణయించారు. కానీ ఎమ్మెల్సీ ఎన్నికల దృష్ట్యా ఈ కార్యక్రమాన్ని వాయిదా వేశారు. మరోవైపు ఈ ఎమ్మెల్యేల - మిగతా3లో




## రాష్ట్రాలకు వరద సాయం నిధులు

- 5 రాష్ట్రాలకు రూ.1554.99 కోట్ల అదనపు సాయాన్ని ఆమోదం
- 2024లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణతో పాటు నాగాలాండ్, ఒడిశా, త్రిపుర రాష్ట్రాల్లో సంభవించిన విపత్తులపై సాయంపై నిర్ణయం
- ఏపీ, తెలంగాణలో ఆకస్మిక వరదలు రావడం సహా కొండ చరియలు విరిగి పడటం లాంటి ప్రకృతి విపత్తులు జరిగిన రాష్ట్రాలకు కలిపి నిధులు కేటాయింపు

# వైసీపీలో తలొోదారి

*ఆమదాలవలస నియోజకవర్గంలో నాటి కాంగ్రెస్ నుండి మొన్నటి వైసీపీ వరకు.. నాకు టిక్కెట్ కావాలే! నాకు టికెట్ కావాలే గోల అనాదిగా వస్తున్నదే! అప్పట్లో ప్రతిఘటన సినిమాలో కోట ఒక డైలాగ్ అన్నారు... హైదరాబాద్ టికెట్ కొనలేనోళ్ళందరు నాకు టికెట్ కావాలి. అన్నోళ్ళే. రేపు ఎన్నికలొస్తే డబ్బులు ఖర్చు పెట్టగలమా! లేదా! అనే ఆలోచన పక్కన పెట్టి వైఎస్ జగన్ బొమ్మెట్టి గెలిచేస్తాం. గెలిస్తే. వాడి మీద, ఈడి మీద గెలిచాం. మినిస్ట్రీ ఇస్తారా అడుగుతారు.ఇప్పుడు అధికారం పోయింది కార్యకర్తలను ఆదుకోవాలి, పార్టీ గడ్డు పరిస్థితిలో ఉంది. రాబోయే ఎన్నికలలో ఎలా గెలుస్తాం అనే సమన్వయ ఆలోచనైతే ఈ ఆమదాలవలస నేతలకు లేదు. తాజాగా కుమారుడికి ఎలాగైనా రాబోయే ఎన్నికలులో టికెట్ ఇప్పించి తన వారసత్వ రాజకీయానికి పునాది వేయాలనే ఆలోచన మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాంది. తనయుడు చిరంజీవి నాగ్ కోసం విశ్వ ప్రయత్నం చేశారు. ఐతే గతంలో అసమ్మతి నేతగా ఉన్న చింతాడ రవి కుమార్ అనే టెక్కలి ఐతం కాలేజ్ ప్రొఫెసర్ని మాజీ సిఎం జగన్ ఇంఛార్జ్ చేశారు. ఇక సీతారాంని పార్లమెంటుకు పంపే ఉద్దేశంతో శ్రీకాకుళం ఇంఛార్జ్‌ను చేశారు. ఇక్కడ ఆట మొదలు పెట్టారు సీతారాం. రాష్ట్ర కార్యదర్శి పదవితో సరుబుజ్జిలి ఎంపీపీ కిల్లి గోపాల వెంకటసత్యనారాయణను ఆమదాలవలసలో పార్టీ ఆఫీస్ తెరిపించి, అసమ్మతికి బీజం వేశారు.*



# ప్రకటన కంపెనీల ఆగడాలకు 'మాడా' చెక్




**దాదర్:** ముంబైవ్యాప్తంగా ఖాళీస్థలాల్లో హోర్డింగులు నిర్మించి వాటిని అద్దెకివ్వాలని మహారాష్ట్ర హౌసింగ్ ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ (మాడా) నిర్ణయించింది. త్వరలోనే ఈ నిర్ణయానికి ఆమోదముద్ర వేయనుంది. ముంబైసహా ఉప నగరాలలో అనేక చోట్ల మాడాకు సొంత స్థలాలున్నాయి. వీటిలో ప్రస్తుతం ఖాళీగా ఉన్న స్థలాల్లో హోర్డింగులు నిర్మించి వాటిని ప్రకటనల కంపెనీలకు అద్దెకు ఇవ్వనుంది. ఇప్పటికే బృహన్ముంబై మున్సిపల్ కార్పొరేషన్ (బీఎంసీ) తమ సొంత స్థలాల్లో హోర్డింగులు ఏర్పాటు చేసుకునేందుకు ప్రకటనల కంపెనీలకు అనుమతినిచ్చింది. వీటి ద్వారా ఏటా కొన్ని కోట్ల రూపాయలు అదనంగా అర్జిస్తోంది. ఇదే తరహాలో మాడా హోర్డింగులు నిర్మించి అద్దెకు ఇవ్వాలని భావిస్తోంది.

**హోర్డింగులపై ప్రత్యేక సర్వే...**

గతేడాది వర్షా కాలంలో ఘాట్కోపర్‌లోని చడ్డా నగర్‌లో 80/80 అడుగుల భారీ హోర్డింగ్ పక్కనే ఉన్న పెట్రోల్ బంకుపై కూలింది. ఈ ఘటనలో సుమారు 14 మంది చనిపోగా 60పైగా గాయపడిన సంగతి తెలిసిందే. ఈ ఘటనతో అప్రమత్తమైన మాడా తమ సొంత స్థలాల్లో ఏర్పాటుచేసిన హోర్డింగులపై సర్వే చేపట్టి వాటి స్థితి గతులను పరిశీలించింది. ఈ సర్వేలో మొత్తం 62 భారీ హోర్డింగులకు గానూ 50 హోర్డింగులకు మాత్రమే నో అబ్జక్షన్ సర్టిఫికెట్ ఉందని తేలింది. అనుమతి లేకుండా ఏర్పాటు చేసిన మిగిలిన 12 హోర్డింగులను నేలమట్టం చేసింది.నిబంధనల ప్రకారం కంపెనీలు హోర్డింగులు ఏర్పాటు చేసే ముందు బీఎంసీ నుంచి కచ్చితంగా అనుమతి పొందాల్సి ఉంటుంది. ఆ తరువాత స్థలం యజమానిగా మాడా నుంచి ఎన్ఓసీ తీసుకోవల్సి ఉంటుంది. కానీ హోర్డింగుల ఏర్పాటుపై ఎలాంటి నియంత్రణ లేకపోవడంతో కంపెనీలు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయి. భారీ హోర్డింగుల ఏర్పాటుకు పటిష్టమైన పునాది, బేస్‌మెంట్, ఇనుప చానెళ్లు తప్పనిసరిగా ఉండాలి. అప్పుడే అవి గాలివేగాన్ని తట్టుకుని నిలబడగలుగుతాయి. అయితే కాంట్రాక్టు దక్కించుకున్న కంపెనీలు ఖర్చుల తగ్గింపుకోసం నామమాత్రంగా పునాదులు తవ్వి హోర్డింగులు నిర్మించి ప్రకటనల కంపెనీలకు లీజుకు ఇస్తున్నారు. ఇలాంటి హోర్డింగులు వర్షాకాలంలో వేగంగా వీచే గాలుల తాకిడికి తట్టుకోలేక నేల కూలుతున్నాయి. ఫలితంగా భారీ ఎత్తున ప్రాణ, ఆస్తి నష్టం చోటుచేసుకుంటోంది. ఘాట్కోపర్‌లో గతేడాది జరిగిన హోర్డింగ్ ప్రమాదానికి ఇదే ప్రధాన కారణమని తేలింది. అనుమతి 40/40 అడుగులకు తీసుకుని రెట్టింపు సైజ్( 80/80)హోర్డింగును ఏర్పాటుచేసినట్లు పోలీసుల ప్రాథమిక దర్యాప్తులో తెలిసింది. ఈ నేపథ్యంలో భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా తమ సొంత స్థలాల్లో స్వయంగా పటిష్టమైన పునాదులతో, బేస్‌మెంట్‌తో హోర్డింగుల ఇనుప చానెళ్లు నిర్మించి అద్దెకివ్వాలని మాడా భావించింది.

## ప్రయాగ్‌రాజ్ గంగా, యమునా నదీ జలాల్లో

# ప్రమాదకరస్థాయిలో బ్యాక్టీరియా

**కలరా, టైఫాయిడ్ వంటి భయంకర వ్యాధుల ముప్పు**

**100 మిల్లీలీటర్ల నీటిలో 11,000 వరకు కోలీఫామ్ బ్యాక్టీరియాను గుర్తించిన సిపిసిబి**



**న్యూఢిల్లీ :** ప్రయాగ్‌రాజ్ లోని గంగా, యమునా న దీ జలాల్లో మహా కుంభమేళా సందర్భంగా కొన్ని కో ట్ల మంది స్నానాలు ఆచరించడంతో మానవ, జంతు మల విసర్జనాల సంబంధమైన కోలీఫామ్ బ్యాక్టీరి యా విపరీతంగా వ్యాపించించడం ఆందోళన కలిగిస్తోంది. ఈమేరకు జాతీయ హరిత ట్రిబ్యునల్‌కు కేం ద్ర కాలుష్య నియంత్రణ మండలి నివేదిక సమర్పించింది. గంగా యమునా జలాల్లో అత్యధికంగా కోలీఫామ్ బ్యాక్టీరియా విస్తరించడంతో స్నానాలకు కావలసిన ప్రమాణాలు లేవని వెల్లడించింది. ఫిబ్రవరి 3న సమర్పించిన ఈ నివేదికలో ప్రయాగ్‌రాజ్ లోని సంగం వద్ద వివిధ పాయింట్ల వద్ద , ముఖ్యంగా షా హిస్నాన్ వద్ద కోలీ బ్యాక్టీరియా అత్యధికంగా ఉందని పేర్కొంది. నీటి నాణ్యత గురించి వివరిస్తూ ఒక 100 మిల్లీ లీటర్ల నీటిలో 2500 కోలీఫామ్ బ్యాక్టీరియాలున్నా ఆ నీరు స్నానానికి యోగ్యమైనదేనని,అంత కు మించి ఉంటే చర్మసంబంధ వ్యాధులు వస్తాయని నివేదిక వెల్లడించింది. అయితే ఫిబ్రవరి 4న సిపిసిబి నమోదు చేసిన వివరాల ప్రకారం గంగానదిలో శాస్త్రి బ్రిడ్జి ముందు 100 మిల్లీ లీటర్ల నీటిలో 11,000 వరకు కోలీఫామ్ బ్యాక్టీరియాలు వరకు ఉండగా, సంగం వద్ద 7900 కోలీఫామ్ బ్యాక్టీరియాలు కనిపించాయన నివేదిక వివరించింది. సంగం ప్రదేశానికి 2 కిమీ ముందుగా గంగా నదిపై శాస్త్రి బ్రిడ్జి ఉంది. సంగం వద్ద గంగానదితో కలిసే ముందు యమునా నదిలో పాత నైని బ్రిడ్జి వద్ద 100 మిల్లీ లీటర్ల నీటిలో 4900 కోలీఫామ్ బ్యాక్టీరియాలు బయట పడ్డాయి. షాహిస్నాన్ ఆచరించే రోజుల్లో ఒకటైన బసంత్ పంచమి నాడు ఈ డేటాను సేకరించారు. ఫిబ్రవరి 3న బసం త్ పంచమి వచ్చింది.కోలీఫామ్ బ్యాక్టీరియా వల్ల అస్వస్థత కలగకపోయినప్పటికీ, మలం నుంచి పుట్టుకొచ్చే బ్యాక్టీరియా, వైరస్‌లు, లేదా ఏకకణ సూక్ష్మజీవులు (ప్రోటోజోవా) తదితర హానికరమైన క్రిములు కారణంగా కలరా, టైఫాయిడ్, అతిసారం, హెపటిటిస్, జియార్డైయాసిస్, గినియా క్రిములు, సిస్టోసొమియాసిస్ వంటి భయంకర వ్యాధులు వ్యాపిస్తాయని ప్రపంచ ఆరోగ్య సంస్థ చెబుతోంది. ఈ విధమైన జలకాలుష్యంతో అనారోగ్య పరిస్థితులు దాపురించడమే కాకుండా, తాగడానికి, స్నానం చేయడానికి ఏమాత్రం పనికిరానివిగా నీళ్లు తయారవుతాయి. రైతులు కూడా ఈ జలాలనే తమ సాగుకు ఉపయోగించడం వ్యాధులకు దారి తీస్తోందని న్యూఢిల్లీకి చెందిన సెంటర్ ఫర్ సైన్స్ అండ్ ఎన్విరాన్‌మెంట్ హెచ్చరించింది. వ్యర్థ జలాల ప్రక్షాళన సరిగ్గా లేకపోవడం బ్యాక్టీరియా స్థాయిలు పెరిగిపోయి, రైతుల ఆరోగ్యంపై కూడా తీవ్ర ప్రభావం చూపిస్తోందని ఉత్తరప్రదేశ్‌లో వారణాసిలో 1990 లో నిర్వహించిన అధ్యయనం వెల్లడించింది. మల పరీక్షలో కొంకిపురుగులు 41.7 శాతం, నులిపురుగులు 29.2 శాతం, ట్రైచూరియాసిస్ అనే పేగులకు సంక్రమించే పెద్ద నులిపురుగులు 16.7 శాతం, జియార్డియా అనే చిన్న పేగుల్లో వ్యాపించే నులిపురుగులు 33.3 శాతం ఉన్నట్టు తేలింది. దీనికి తోడు చర్మ వ్యాధులు 42.5 శాతం వరకు వ్యాపిస్తుంటాయని అధ్యయనం హెచ్చరించింది.

## 'బాహుబలి' ఫిరంగి ధ్వంసం చేసిన అతి చిన్న డ్రోన్..

# రూ.33 కోట్లు బూడిదపాలు!



రష్యాకు అత్యంత శక్తివంతమైన M-78 కోక్సాన్ ఫిరంగిని ఉత్తర కొరియా ఇచ్చింది. దీనిని శక్తివంతమైన ఫిరంగిగా పరిగణిస్తారు. కానీ ఒక చిన్న డ్రోన్ ఈ ఫిరంగిని నాశనం చేసింది. ఇది కిమ్ జోంగ్ ఉన్‌కు పెద్ద దెబ్బగా భావిస్తున్నారు. ఈ ఫిరంగి 43 కి.మీ దూరం నుండి తన లక్ష్యాన్ని ఛేదిస్తుంది. రాకెట్‌ను ఉపయోగిస్తే ఈ దూరం 43 నుండి 60 కిలోమీటర్లకు పెరుగుతుంది. రష్యా-ఉక్రెయిన్ యుద్ధంలో ఉత్తర కొరియా నియంత కిమ్ జోంగ్ ఉన్‌కు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. కిమ్ జోంగ్ ఉన్ రష్యాకు యుద్ధం కోసం ఇచ్చిన అత్యంత ఖరీదైన ఫిరంగిని ఉక్రెయిన్‌కు చెందిన ఒక సాధారణ డ్రోన్ ధ్వంసం చేసింది. ఆసక్తికరంగా, ఉత్తర కొరియాకు చెందిన ఈ ఫిరంగి ప్రపంచంలోని అత్యంత బలమైన ఫిరంగులలో ఒకటిగా పరిగణిస్తారు. న్యూస్ వాయిస్ ఆఫ్ ఉక్రెయిన్ ప్రకారం, ఉత్తర కొరియాకు చెందిన %వీ%-1978 కోక్సాన్ ఫిరంగి ఉక్రేనియన్ సైన్యం ఉద్రిక్తతను పెంచుతోంది. దీనిని ఇప్పుడు ఉక్రేనియన్ డాన్ ఓబ్లాస్ట్‌లో నాశనం చేసింది. అక్టోబర్ 2024లో, రష్యా ఈ ఫిరంగిని తన నౌకాదళంలో చేర్చుకుంది. 1978లో, ఉత్తర కొరియా %వీ%-కోక్సన్ ఫిరంగిని తయారు చేసింది. ఈ ఫిరంగి 43 కి.మీ దూరం నుండి తన లక్ష్యాన్ని ఛేదిస్తుంది. రాకెట్‌ను ఉపయోగిస్తే ఈ దూరం 43 నుండి 60 కిలోమీటర్లకు పెరుగుతుంది. ఈ ఫిరంగిని ఉత్తర కొరియాలో అత్యంత ముఖ్యమైన ఫిరంగిగా పరిగణిస్తారు. ఈ ఉత్తర కొరియా ఫిరంగిని ఆపరేట్ చేయడానికి, 8 మంది అవసరం. ఈ ఫిరంగి ప్రతి 5 నిమిషాలకు రెండు గుండ్లు పేల్చగలదు. ఆర్టిలరీ గన్ అసలు వెర్షన్ చైనీస్ టైప్ 59 ట్యాంక్ ఛాసిస్‌ను ఉపయోగించింది. అయితే, ఈ ఫిరంగి ఖరీదు రూ. 33 కోట్లు. అయితే, ఉత్తర కొరియా దీనిని బహుమతిగా ఇచ్చిందా లేదా రష్యాకు విక్రయించిందా అనేది వెల్లడించలేకపోయింది. రష్యా తన ఫిరంగి వ్యవస్థను బలోపేతం చేసుకోవడానికి ఈ ఫిరంగిని ఉపయోగించడం ప్రారంభించింది. ఇదిలావుంటే, ఉక్రెయిన్ రక్షణ మంత్రిత్వ శాఖ ప్రకారం, దాదాపు 3 సంవత్సరాలుగా జరుగుతున్న ఈ యుద్ధంలో 21,000 కంటే ఎక్కువ రష్యన్ %ూఖీఎ%లు ధ్వంసమయ్యాయి. అదేవిధంగా, ఉక్రెయిన్ రష్యాకు చెందిన 10,120 ఫిరంగులను. 23,343 ఫిరంగి వ్యవస్థలను ధ్వంసం చేసింది. ఈ యుద్ధంలో 8 లక్షల 60 వేలకు పైగా రష్యన్ సైనికులు మరణించారు. 331 హెలికాప్టర్లు, 370 విమానాలు కూడా ధ్వంసమయ్యాయి. ఒక రష్యన్ జలాంతర్గామి కూడా యుద్ధంలో పూర్తిగా ధ్వంసమైంది. మరోవైపు, అమెరికా, జర్మనీతో సహా చాలా యూరోపియన్ దేశాల నుండి ఉక్రెయిన్ ఆయుధాలను పొందుతోంది. ఇంతలో, ఉత్తర కొరియా, చైనా రష్యాకు సహాయం చేస్తున్నాయి.

## సిలికాన్ సిటీలో దాహం కేకలు

**బెంగళూరు :** ఎండా కాలం రాక ముందే బెంగళూరు తీవ్రమైన తాగు నీటి సంక్షోభాన్ని ఎదుర్కుంటోంది. వాటర్ ట్యాంకర్ రేటు రూ. 750 నుంచి 1200కి పెంచింది కర్నాటక సర్కార్. ఇక ప్రైవేట్ వాటర్ ట్యాంకర్ అయితే..రూ. 6 వేలు వసూలు చేస్తున్నారు. దూరం పెరిగితే రేటు భారం మరింత పెరిగిపోతోంది. ఇక నగరంలో తాగునీటి వాడకంపై ఆంక్షలు విధించారు. వాటిని ఉల్లంఘిస్తే పెనాల్టీ వేస్తున్నారు. ఆ తప్పును రిపీట్ చేస్తే?డబుల్ పెనాల్టీలతో వాయిస్తున్నారు. చుక్క నీటిని కూడా ఒడిసి పట్టుకుని పొదుపుగా వాడుకోవాలని ప్రజలకు సూచిస్తోంది కర్నాటక సర్కార్.వేసవి వచ్చేసరికి బెంగళూరులో నీటి సమస్య మరింత తీవ్రమయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో తాగునీటిని పొదుపు చేసే చర్యల్లో భాగంగా బెంగళూరు జలమండలి సరికొత్త నిర్ణయం తీసుకుంది. తాగునీటిని ఇతర అవసరాలకు వినియోగిస్తే రూ.5 వేలు జరిమానా వేయాలని నిర్ణయించింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. వాహనాలను శుభ్రం చేసేందుకు, గార్డెనింగ్ కోసం, రోడ్లు-భవన నిర్మాణ పనులకు తాగునీటిని వినియోగించినా? సినిమా థియేటర్లు, మాల్స్‌లో ఇతర అవసరాలకు వాడినా జరిమానా తప్పదని ఉత్తర్వుల్లో హెచ్చరించింది. నిబంధనలు ఉల్లంఘించిన వారికి వాటర్ బోర్డ్ చట్టంలోని సెక్షన్ 109 ప్రకారం జరిమానా విధిస్తారు. పదేపదే అదే తప్పు చేస్తే మరో రూ.5 వేలు అదనంగా జరిమానా పడుతుంది అని సిటీ వాటర్ బోర్డు స్పష్టం చేసింది.ఫిబ్రవరిలోనే ఎండలు మండిపోతున్నాయి. ఇక మార్చి వస్తే?మూర్ఛ పోయే రేంజ్‌లో ఎండలు దంచి కొడతాయి. ఇక మే, జూన్ నెలల సంగతి చెప్పనే అక్కర్లేదు. ఇప్పటికే బెంగళూరులో తాగు నీటి కష్టాలు తీవ్రమయ్యాయి. ఇక గత వేసవిలో బెంగళూరు మహానగరం తీవ్ర నీటి ఎద్దడిని ఎదుర్కొన్న విషయం తెలిసిందే. తాగేందుకు సరిపడా నీరు లేక సిలికాన్ సిటీ వాసులు తీవ్ర అవస్థలు పడ్డారు. ఈ నేపథ్యంలో ప్రస్తుత వేసవిని దృష్టిలో పెట్టుకొని కర్ణాటక సర్కార్ ప్రజలకు కీలక హెచ్చరికలు జారీ చేసింది. తాగునీటిని వృథా చేస్తే భారీ జరిమానా విధించనున్నట్లు ప్రకటించింది.మంగళవారం నాడు బెంగళూరులో గరిష్ట ఉష్ణోగ్రత 31 డిగ్రీల సెల్సియస్‌గా నమోదైంది. పెరుగుతున్న ఉష్ణోగ్రతలు, ఈమధ్య కాలంలో వర్షపాతం లేకపోవడంతో భూగర్భ జలాలు ఎండిపోయినట్లు సిటీ వాటర్ బోర్డు తెలిపింది. రాబోయే రోజుల్లో తీవ్రమైన నీటి కొరత ఏర్పడే అవకాశం ఉందని హెచ్చరించింది. ఈ నేపథ్యంలో ప్రజలు నీటిని వృథా చేయకుండా అవసరమైన మేరకే వాడుకోవాలని సూచించింది.గత వేసవిలో బెంగళూరు మహానగరం తీవ్రమైన తాగు నీటి సంక్షోభాన్ని ఎదుర్కొన్న సమయంలో?నగర ప్రజలు నిలువు దోపిడీకి గురయ్యారు. అప్పట్లో నగరం రోజుకు 300 నుంచి 500 మిలియన్ లీటర్ల మంచినీటి కొరతను ఎదుర్కొంది. ఇదే అదునుగా చూసుకుని ప్రైవేట్ వాటర్ ట్యాంకర్ల ఓనర్లు దోపిడీకి పాల్పడ్డారు. ట్యాంకు నీటికి రూ.వేలల్లో ఛార్జ్ చేశారు. ఇప్పుడు మళ్లీ ప్రమాద ఘంటికలు మోగుతున్నాయి. రాబోయే వేసవిలో తీవ్ర తాగు నీటి సంక్షోభాన్ని ఎదుర్కోవాల్సి వస్తుందేమో అని బెంగళూరు వాసులు, ఇప్పట్నించే బెంగ పెట్టుకుంటున్నారు.

## రాష్ట్రాలకు వరద సాయం నిధులు



**న్యూఢిల్లీ :** గత ఏడాది సంభవించిన వరదలకు సంబంధించిన వరద సాయాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. కేంద్ర హోంమంత్రి అమిత్ షా అధ్యక్షతన ఏర్పాటైన ఉన్నత స్థాయి కమిటీ 5 రాష్ట్రాలకు రూ.1554.99 కోట్ల అదనపు సాయాన్ని ఆమోదించింది. 2024లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణతో పాటు నాగాలాండ్, ఒడిశా, త్రిపుర రాష్ట్రాల్లో సంభవించిన విపత్తులకుగానూ కేంద్రం ఆయా రాష్ట్రాలకు విపత్తు సాయంపై నిర్ణయం తీసుకుంది. ఓకొండ చరియలు విరిగి పడటం లాంటి ప్రకృతి విపత్తులు జరిగిన రాష్ట్రాలకు కలిపి నిధులు కేటాయించింది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం లో భాగంగా 27 రాష్ట్రాలకుగానూ రూ.18,322.80 కోట్లు విడుదల చేసింది. అదే విధంగా నుంచి 18 రాష్ట్రాలకు 4,808.30 కోట్లు కేంద్రం అందించింది. తాజాగా కేంద్రం అదనంగా కేటాయించిన మొత్తం రూ.1554.99 కోట్లలో ఆంధ్రప్రదేశ్‌కు రూ.608.08 కోట్లు, రూ. తెలంగాణకు రూ.231.75 కోట్లు, త్రిపురకు రూ. 288.93 కోట్లు, ఒడిశాకు రూ.255.24 కోట్లు, నాగాలాండ్‌కు రూ.170.99 కోట్లు విడుదలకు నిర్ణయం తీసుకుంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం అన్ని రాష్ట్రాల పరిస్థితిని పరిశీలిస్తోంది. ఈ క్రమంలో గత ఏడాది ప్రకృతి వైపరీత్యాలతో తీవ్రంగా నష్టపోయిన 5 రాష్ట్రాల ప్రజలకు సహాయం చేయడానికి హోం మంత్రి అమిత్ షా నేతృత్వంలోని కమిటీ నిధులు కేటాయించింది. గత ఏడాది కొండచరియలు విరిగిపడటం, వరదలు, ఆకస్మిక వరదలు, తుఫాను ప్రభావిత రాష్ట్రాలకు జాతీయ విపత్తు ప్రతిస్పందన నిధి కింద ఉన్నత స్థాయి కమిటీ రూ.1554.99 కోట్ల అదనపు నిధులు కేటాయిస్తూ వారికి శుభవార్త చెప్పింది. అమిత్ షా నేతృత్వంలోని హై లెవెల్ కమిటీ తాజాగా కేటాయించిన ఈ అదనపు సాయం కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు విడుదల చేసిన రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన నిధి నిధుల కంటే ఎక్కువ. 2024-25 ఆర్థిక సంవత్సరంలో కేంద్రం ూఆఖీఈలో భాగంగా 27 రాష్ట్రాలకు రూ. 18,322.80 కోట్లు ఇవ్వగా, కింద 18 రాష్ట్రాలకు రూ. 4,808.30 కోట్లు విడుదల చేసింది. రాష్ట్ర విపత్తు నిధి నుంచి 14 రాష్ట్రాలకుగారూ రూ. 2208.55 కోట్లు, జాతీయ విపత్తు నిధి నుంచి 8 రాష్ట్రాలకుగానూ కేంద్రం ఇదివరకే రూ. 719.72 కోట్లు విడుదల చేయడం తెలిసిందే.విపత్తులు సంభవించిన అనంతరం కేంద్ర ప్రభుత్వం ఆయా రాష్ట్రాలకు విపత్తు నష్టం అంచనాకు మంత్రులు, అధికారుల బృందాలను పంపి రిపోర్ట్ తెప్పించింది. ఆ వివరాలు పరిశీలించిన కమిటీ ఆయా రాష్ట్రాల్లో సంభవించిన నష్టానికిగానూ అదనపు వరద సాయంపై ప్రకటన చేసింది. ఎన్డీఏ మిత్రపక్షాలలో ఏపీ, బిహార్ లకు అధిక వాటా కేటాయించారని తెలంగాణకు తక్కువ కేటాయించారని కాంగ్రెస్ నేతలు విమర్శించారు.

## భూమి వైపు దూసుకువస్తోన భారీ గ్రహశకలం

**హ్యూస్టన్ :** అంతరిక్షంలో ఒక భారీ గ్రహశకలం భూమి వైపు దూసుకువస్తోందని నాసా శాస్త్రవేత్తలు వెల్లడించారు. 2023 డిసెంబర్‌లోనే ఆ గ్రహ శకలాన్ని గుర్తించామని, దానిని 2024 వైఆర్4గా వ్యవహరిస్తున్నామని వారు తెలిపారు. ఆ గ్రహశకలం భూమిని తాకే అవకాశం కేవలం ఒక శాతం ఉందని తొలుత అంచనా వేసిన శాస్త్రవేత్తలు తాజాగా ఆ ముప్పు రోజురోజుకూ పెరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. దాదాపు 40 మీటర్ల నుంచి 90 మీటర్ల పరిమాణంలో ఉన్న ఆ ఆస్టరాయిడ్ 2032 డిసెంబర్ 22న భూమిని తాకవచ్చునని వారు సూచిస్తున్నారు.ఈ ఏడాది జనవరి 29న మరొకసారి 2024 వైఆర్4 కదలికలను పరిశీలించగా భూమిని తాకే ప్రమాదం కేవలం ఒక శాతం ఉన్నట్లు తేలిందని వారు చెబుతున్నారు. అయితే, ఈ నెలలో జరిపిన పరిశోధనలో ఆ ముప్పు 3.2 శాతానికి పెరిగిందని వారు తెలిపారు. భారీ పరిమాణంలో ఉన్న ఆ గ్రహశకలం దాదాపు గంటకు 40 వేల మైళ్ల వేగంతో భూమి వైపుయ దూసుకువస్తోందని నాసా శాస్త్రవేత్తలు తెలియజేశా రు. ఒక వేళ ఆ గ్రహశకలం భూమిని ఢీకొనకపోయినా, వాతావరణంలోకి ప్రవేశించిన తరువాత పేలిపోయినా ప్రభావం భారీగానే ఉంటుందని వారు సూచించారు. హిరోషిమా పై వేసిన అణుబాంబుతో పోలిస్తే 500 రెట్లు అధిక ప్రభావం ఉంటుందని వారు అంచనా వేశారు. గ్రహశకలం మార్గాన్ని పరిశీలించగా, అది నేరుగా పసిఫిక్ సముద్రంలో లేదా నార్తరన్ సౌత్ అమెరికా, అట్లాంటిక్ సముద్రం, ఆఫ్రియా, అరేబియన్ సముద్రం, దక్షిణాసియాలలో ఏదో ఒక చోట పడుతుందని గుర్తించినట్లు నాసా శాస్త్రవేత్తలు తెలియజేశారు.

# ఏపీలో రైతులు బతికే పరిస్థితి లేదు

-మొదటిపేజీ తరువాయి

పడుతున్నారు. ఏ ఒక్క రైతూ సంతోషంగా లేదు. ఏ పంటకూ గిట్టుబాటు లేకుండా పోయింది. దీంతో రైతులు బతికే పరిస్థితి లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారాయన. గతంతో వైఎస్సార్‌సీపీ పాలనలో రైతులకు చేసిన మేలును వివరించిన ఆయన.. ఈ కూటమి ప్రభుత్వం రైతుల పాలిట శాపంగా మారిందని మండిపడ్డారు. మా హయాంలో.. రైతులు నష్టపోకుండా గిట్టుబాటు ధర కల్పించాం. రూ.21 వేల నుంచి రూ. 27 వేల దాకా వచ్చేది. పెట్టుబడి సాయం చేసి రైతులకు అండగా నిలిచాం. వైఎస్సార్‌సీపీ హయాంలో రైతే రాజు. కానీ, కూటమి ప్రభుత్వం రైతును దగా చేసింది. ఈ ప్రభుత్వం పెట్టుబడి సాయం సాయం ఇవ్వలేదు. రైతులకు సున్నా వడ్డీ రాని పరిస్థితి నెలకొంది. గతంలో కల్తీ విత్తనాలు అమ్మితే భయపడేవారు. ఇప్పుడు సర్కారే దగ్గరుండి కల్తీ విత్తనాలు అమ్మిస్తోంది. ప్రైవేటు డీలర్లు 500 ఎక్కువ ధరకు ఎరువులు అమ్ముతున్నారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు లభించడం లేదు.

మిర్చి రైతుల అవస్థలను చంద్రబాబు ఏమాత్రం పట్టించుకోవడం లేదు. రైతులు పండించిన పంటను కూడా అమ్ముకోలేని పరిస్థితి. మిర్చి పంటకు కనీసం రూ.11 వేలు కూడా గిట్టుబాటు ధర లేదు. ఆర్బీకే వ్యవస్థలను నిర్వీర్యం చేశారు. ఈ ఏడాది దిగుబడి కూడా బాగా తగ్గిపోయింది. రైతులను దళారీలకు అమ్మేసే పరిస్థితి కనిపిస్తోంది. ఎరువులను బ్లాక్‌లో కొనాల్సిన పరిస్థితి వచ్చింది. చంద్రబాబు ఇప్పటికైనా కళ్లు తెరవాలి. గుంటూరు మిర్చియార్డుకు కావాలి. రైతుల కష్టాలు తెలుసుకోవాలి. వాళ్లకు అండగా నిలబడాలి. లేకుంటే.. రాబోయే రోజుల్లో రైతులకు అండగా వైఎస్సార్‌సీపీ ఉద్యమిస్తుందని వైఎస్ జగన్ హెచ్చరించారు.

**నినాదాలతో జగన్ ప్రసంగానికి అంతరాయం**

జగన్ గుంటూరు పర్యటన నేపథ్యంలో ఇసుకేస్తే రాలనంత జనం వచ్చారు. మిర్చి యార్డ్ బయటకు వచ్చిన వైఎస్ జగన్ మీడియాతో మాట్లాడుతుండగా .. సీఎం అంటూ నినాదాలతో



ఆ ప్రాంతమంతా మారుమోగిపోయింది. దీంతో ఆయన ఏం మాట్లాడుతున్నారో వినిపించకుండా పోయింది. ఆపై పక్కకు వచ్చిన ప్రజల నినాదాల నడుమే మీడియాతో బిగ్గరగా మాట్లాడాల్సి వచ్చింది.

**బాబూ మీరు చేస్తున్నది కరెక్టేనా?: వైఎస్ జగన్**

వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి గుంటూరు పర్యటనకు కూటమి ప్రభుత్వం అడుగడుగునా ఆటంకాలు కలిగించింది. ఆయన పర్యటన సందర్భంగా ఎక్కడా పోలీసులు కనిపించలేదు. ఈ నేపథ్యంలో కూటమి సర్కార్‌పై వైఎస్ జగన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతిపక్ష నేతకు భద్రత కూడా ఇవ్వరా?. మీరు చేస్తున్నది కరెక్టేనా చంద్రబాబు? అని ప్రశ్నించారు.

వైఎస్ జగన్ బుధవారం గుంటూరు మిర్చి యార్డులో రైతులను కలిసి వారి సమస్యలను తెలుసుకున్నారు. రైతుల వద్దకు వెళ్తున్న సమయంలో పోలీసుల సెక్యూరిటీ లేకపోవడంతో జనసందోహం మధ్యే ఆయన వారిని కలిశారు. అనంతరం, వైఎస్ జగన్ మీడియాతో మాట్లాడుతూ.. 'రాష్ట్రంలో ఎల్లకాలం మీ ప్రభుత్వం ఉండదు. విపక్షంలో మీరు ఉన్నప్పుడు భద్రతా ఇలాగే తీసేస్తే ఎలా ఉంటుంది చంద్రబాబు?. ప్రతిపక్ష నేతకు భద్రత కూడా ఇవ్వరా?. మీరు చేస్తున్నది కరెక్టేనా చంద్రబాబు?. విపక్ష నేత రైతులతో మాట్లాడేందుకు వస్తే పోలీసు భద్రత కూడా ఇవ్వరా? అని ప్రశ్నించారు.

అంతకుముందు.. వైఎస్ జగన్ పర్యటన సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి హోదా, పైగా జెడ్‌ప్లస్ కేటగిరీ భద్రత ఉన్నా ఆయనకు పోలీసుల తరఫున కనీస భద్రత కూడా కల్పించలేదు. పర్యటన కొనసాగిన దారిలో పెద్దగా పోలీసులు ఎక్కడా కనిపించలేదు. పైగా ఎక్కడా ట్రాఫిక్ క్లియర్ చేయలేదు. వైఎస్ జగన్‌ను చూసేందుకు, ఆయనను కలిసేందుకు మిర్చి యార్డ్ వద్దకు భారీగా ప్రజలు తరలిరావడంతో భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది.

# మిర్చి రైతుల కోసం ఢిల్లీకి చంద్రబాబు

-మొదటిపేజీ తరువాయి

ఏర్పడ్డాయని, ఫలితంగా మిర్చి ధరలు భారీగా పెరిగే పరిస్థితులు నెలకొన్నాయని మంత్రి తెలిపారు. ఇటు వంటి పరిస్థితుల్లో ప్రభుత్వం మిర్చికి కనీస మద్దతు ధర ప్రకటించినట్లైతే రైతులు పెద్ద ఎత్తున నష్టపోయే అవకాశం ఉన్నందున, ప్రభుత్వం ఇప్పటి వరకూ మిర్చి పంటకు కనీస మద్దతు ధర ప్రకటించలేదని మంత్రి తెలిపారు. లాభదాయ కతను దృష్టిలో పెట్టుకుని రైతులు కొంతమంది పత్తి, మొక్కజొన్న, కందులు తదితర ప్రత్యామ్నాయ పంటలు వైపు మారటం వల్ల ఈ ఏడాది దాదాపు 2 లక్షల ఎకరాల్లో మిర్చి సాగు తగ్గిందన్నారు.

రాష్ట్రంలోని మిర్చి రైతులకు సాధ్యమైనంత మేర సహకరించాలని, ప్రస్తుతం ఉన్న కేంద్రం మద్దతు ధరను కూడా పెద్ద ఎత్తున పెంచాలని కోరేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేడు డిల్లీ వెళుతున్నా రన్నారు. ఈ విషయంలో కేంద్రానికి ఇప్పటి వరకూ నాలుగు లేఖలు రాష్ట్ర ముఖ్యమంత్రి వ్రాయడం జరిగిందన్నారు. ఈ విషయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి కేంద్ర మంత్రుల బృందంతో చర్చించనున్నారని, చర్చల ఫలితాలు ఆశాజనకంగా ఉంటాయనే ఆశాభావాన్ని మంత్రి వ్యక్తం చేశారు. అయితే ఈ విషయాలను అన్నింటినీ వక్రీకరిస్తూ ప్రధాన ప్రతిపక్ష పార్టీ నాయకుడు రాజకీయం చేస్తూ తమ ప్రభుత్వంపై బురద జల్లే విధంగా ప్రయత్నించడం ఎంతో విడ్డూరంగా ఉందన్నారు.



మిర్చి రేటు రూ.13 వేలకు పడిపోయిందని ఆరోపిస్తున్నా రని, అయితే గత పదేళ్లలో మిర్చి ధరలు పరిశీలిస్తే అత్యధికంగా రూ.13,600 లు మాత్రమే ఉందని ఆయన తెలిపారు. కేవలం గత రెండేళ్లు మాత్రమే అంతర్జాతీయంగా కొన్ని కారణాలు వల్ల మిర్చి రైతుకు రూ.20వేల ధర పలికిందన్నారు. రాష్ట్ర జనాభాలో దాదాపు 70 శాతం జనాభాకి ప్రధాన జీవనోపాధిగా ఉన్న వ్యవసాయ అనుబంధ రంగాలను గత ప్రభుత్వ హయాంలో పూర్తిగా నిర్వీర్యం చేసిన వ్యక్తి ఇప్పుడు ఈ విధంగా మాట్లాడటం ఎంతో ఆశ్చర్యంగా ఉందన్నారు. భూసార పరీక్షలను పూర్తిగా నిలిపివేయడమే కాకుండా, వ్యవసాయ యాంత్రీకరణ క్రింద ఒక్క పైసాకూడా కేటాయించలేదన్నారు. బిందు సేద్యాన్ని ప్రోత్సహించే విధంగా డ్రిప్ , స్ప్రింక్లర్లను ఏఒక్కరికీ పంపిణీచేయలేదన్నారు. దాదాపు రూ.1600 కోట్లు మేర ధాన్యం కొనుగోలు బకాయిలను పెట్టిపోతే, తాము అధికారంలోకి వచ్చిన వెంటే రైతులకు ఆ సొమ్మును చెల్లించడం జరిగిందన్నారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ సంచాలకులు ఢిల్లీరావు, మార్కెటింగ్ శాఖ సంచాలకులు మరియు రైతు బజార్ల సి.ఇ.ఓ. విజయ సునీత ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# వైసీపీలో తలోదారి

**శ్రీకాకుళం :** ఆమదాలవలస నియోజకవర్గంలో నాటి కాంగ్రెస్ నుండి మొన్నటి వైసీపీ వరకు.. నాకు టిక్కెట్ కావాలే! నాకు టికెట్ కావాలే గోల అనాదిగా వస్తున్నదే! అప్పట్లో ప్రతిఘటన సినిమాలో కోట ఒక డైలాగ్ అన్నారు... హైదరాబాద్ టికెట్ కొనలేనోళ్ళందరు నాకు టికెట్ కావాలి. అన్నోళ్ళే. రేపు ఎన్నికలొస్తే డబ్బులు ఖర్చు పెట్టగలమా! లేదా! అనే ఆలోచన పక్కన పెట్టి వైఎస్ జగన్ బొమ్మెట్టి గెలిచేస్తాం. గెలిస్తే. వాడి మీద, ఈడి మీద గెలిచాం. మినిస్ట్రీ ఇస్తారా అడుగుతారు. ఇప్పుడు అధికారం పోయింది కార్యకర్తలను ఆదుకోవాలి, పార్టీ గడ్డు పరిస్థితిలో ఉంది. రాబోయే ఎన్నికలలో ఎలా గెలుస్తాం అనే సమన్వయ ఆలోచనైతే ఈ ఆమదాలవలస నేతలకు లేదు. తాజాగా కుమారుడికి ఎలాగైనా రాబోయే ఎన్నికలులో టికెట్ ఇప్పించి తన వారసత్వ రాజకీయానికి పునాది వేయాలనే ఆలోచన మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాంది. తనయుడు చిరంజీవి నాగ్ కోసం విశ్వ ప్రయత్నం చేశారు. ఐతే గతంలో అసమ్మతి నేతగా ఉన్న చింతాడ రవి కుమార్ అనే టెక్కలి ఐతం కాలేజ్ ప్రొఫెసర్ని మాజీ సిఎం జగన్ ఇంఛార్జ్ చేశారు. ఇక సీతారాంని పార్లమెంటుకు పంపే ఉద్దేశంతో శ్రీకాకుళం ఇంఛార్జ్‌ను చేశారు. ఇక్కడ ఆట మొదలు పెట్టారు సీతారాం. రాష్ట్ర కార్యదర్శి పదవితో సరుబుజ్జిలి ఎంపీపీ కిల్లి గోపాల వెంకటసత్యనారాయణను ఆమదాలవలసలో పార్టీ ఆఫీస్ తెరిపించి, అసమ్మతికి బీజం వేశారు.

కలివరం పంచాయతీ సర్పంచ్ గా కొర్లకోట సనపల



లక్షన్నాయుడు.. టీడీపీ లీడర్ అల్లుడు తమ్మయ్యపేట గ్రామం కోట గోవింద రావు కూడా మెయిన్ రోడ్డులో వైసిపి ఆఫీసు జిల్లా వైసిపి అధికారప్రతినిధి హోదాలో ఏర్పాటు చేసి కుమారుడుతో సజ్జల, విజయసాయి. జగన్ ని అడపా దడపా కలుస్తూ నేను రెడీ అంటున్నారు. మాజీ ఎమ్మెల్యే బొడ్డేపల్లి సత్యవతి మాదిరిగా కాంగ్రెస్ ను వీడి ఆ కుటుంబంతో విభేదించి ఆగర్భ రాజకీయ శత్రువైన తమ్మినేనికి మున్సిపల్లో వెన్ను దన్నుగా నిలిచిన బొడ్డేపల్లి రమేష్ కుమార్ కూడా ఇంచార్జ్ పదవి ఆశించి తాను కూడా ఎన్నికలకు సై అంటున్నారు. గత ఎన్నికలలో పార్టీని వీడి స్వతంత్ర అభ్యర్థిగా 10 వేల ఓట్లు పొందిన సువ్వారి గాంధీ మళ్లీ వైసీపీలోకి కిల్లి జోక్యంతో ఎంట్రీ ఇస్తారని ప్రచారం జరుగుతోంది. కిల్లి ఒక్క సరుబుజ్జిలికి ఆమదాలవలస మునిసిపల్లో మాత్రమే ప్రభావం చూపిస్తారు. చింతాడ మునిసిపల్ బూర్జ సరుబుజ్జిలిలో ప్రభావం చూపిస్తారు. ఇక తమ్మినేని సీతారాం ఆమదాలవలసలో తనకంటూ ఒక వర్గం అభిమానులు ఐతే ఉన్నారు. కుమారుడు చిరంజీవి అందరితో తండ్రి మార్క్ తో వెళుతున్నా.. ఈయనపై కూడా ఆ ప్రచారం ఉంది. అధిష్టానం మాత్రం ఎట్టి పరిస్థితిల్లోనూ పార్లమెంట్ స్థానంలో తమ్మినేని ద్వారా కింజరాపు కోట గోడలు బద్దలు కొట్టించాలని భావిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. కులం కార్డుతో దువ్వాడ, పేరాడలతో భంగ పడ్డా ఎలాగైనా సీతారాంతో ఆ కోరిక నెరవేర్చు కోవాలనే సంకల్పంతో వైసీపీ ఉంది. అసెంబ్లీ సీటుపై ఉన్న ఇష్టం పార్లమెంట్ స్థానంపై లేదు. అధిష్టానం కాదు అంటే కొడుకుకి అసెంబ్లీ సీటు, తాను ఎంపీగా పోటీ చేసే ప్రతి పాదన సిద్ధం చేస్తున్నారు. అధిష్టానం కాదు అంటే కిల్లి పేరు అసెంబ్లీకి సిఫార్సు చేసేలా పావులు కదుపు తున్నారు. టీడీపీ ఇక్కడ బలంగా వున్న జెన్కో పవర్ ప్లాంట్ నెత్తిన పెట్టుకుని వివాదాలను కొని తెచ్చుకోవటం వైసిపికి లాభం చేకూర్చింది టీడీపీ అధిష్టానం. ఇప్పటికే ఒంటరిగా పోరాటం చేస్తూ ముందుకు పోయే కూన వైసిపికి పని కల్పించారు. ఇటీవల వైసిపి సానుభూతి పరులు జొన్నవలస, నెల్లిపర్తి గ్రామస్తుల ఇళ్ల కూల్చివేతను వైసీపీ తమ ఖాతాలో వేసుకుంది. ఈ అసమ్మతితో పంచ పాండవు లోయుద్ధం మొదలయ్యింది అనే పరిస్థితి కనిపిస్తోంది. 33వేల భారీ మెజారిటీతో ఓడిపోయినా ఈ అసమ్మతి కుంపటి ఏంటో అర్ధం కావటం లేదు అని వైసీపీ కార్యకర్తలు అంటున్నారు

## ఎమ్మెల్యేల శిక్షణ తరగతులు వాయిదా

-మొదటిపేజీ తరువాయి

శిక్షణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరు కావాలంటూ లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాను స్పీకర్ అయ్యన్నపాత్రుడితోపాటు డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు స్వయంగా కలిసి ఆహ్వానించారు. అలాగే మాజీ ఉప రాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడును సైతం వారు ఆహ్వానించారు. అయితే ఎమ్మెల్సీ ఎన్నికల దృష్ట్యా ఈ కార్యక్రమం వాయిదా పడింది. ఇక అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ఫిబ్రవరి 24వ తేదీ నుంచి ప్రారంభంకానున్నాయి. ఈ సమావేశాల్లో భాగంగా మార్చి 3వ తేదీన రాష్ట్ర బడ్జెట్‌ను.. ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ అసెంబ్లీలో ప్రవేశపెట్టనున్నారు. తెలుగు రాష్ట్రాల్లో మొత్తం ఆరు ఎమ్మెల్సీ పదవులకు ఎన్నికలు జరగనున్నాయి. ఇవి ఫిబ్రవరి 27న ఎన్నిక జరగనుంది. వీటి ఫలితాలు మార్చి 3వ తేదీన వెలువడనున్నాయి.

## ప్రకృతి సేద్యానికి అమెరికా సంస్థల సహకారం



-మొదటిపేజీ తరువాయి

కంటిన్యూ మీటింగ్‌గా జరిగిన నేటి సమావేశంలో రానున్న రోజుల్లో కలిసి పనిచేసే అంశాలపై చర్చించారు. ప్రకృతి వ్యవసాయం, భిన్నమైన వాతావరణాన్ని తట్టుకోగల పంటలను అందించడం, రైతు నుండి వినియోగదారు వరకు ఎండ్-టు-ఎండ్ అనుసంధాన వ్యవస్థను రూపొందించడం, మార్కెట్ డెవలప్‌మెంట్, ఫైనాన్సింగ్, డేటా మేనేజ్‌మెంట్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఏర్పాటు చేయడంపై ఈ సంస్థలు సహాయపడనున్నాయి. పబ్లిక్, ప్రైవేట్ సంస్థల నుంచి ఆర్థిక సాయాన్ని అందిచేందుకు సహకారాన్నిస్తాయి. ప్రకృతి వ్యవసాయ పర్యావరణ వ్యవస్థ కోసం ఆంధ్రప్రదేశ్‌ను గ్లోబల్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌గా ప్రమోట్ చేస్తాయి. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ సంస్థ అయిన రైతు సాధికార సంస్థతో పెగాసస్ క్యాపిటల్ అడ్వైజర్స్, ప్రొడ్యూసర్స్ ట్రస్ట్ సంస్థలు ఎంవోయూ చేసుకోనున్నాయి. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రంలో అవకాశాలను, రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యాలను, ప్రస్తుత పరిస్థితులను ఆ సంస్థల ప్రతినిధులకు వివరించారు. ప్రజల ఆహార అలవాట్లు మారుతున్నాయని....ఆరోగ్యంపై శ్రద్ధపెరుగుతోందని అన్నారు. తాము తీసుకునే ఆహారంపై వారు అవగాహన కోరుకుంటున్నారని అన్నారు. రానున్న రోజుల్లో ఆహార ఉత్పత్తుల సర్టిఫికేషన్, ట్రేసబులిటీ అనేది కీలకం కానుందని అన్నారు. ఆ దిశగా తాము రైతులను, ఉత్పత్తి దారులను ప్రోత్సహిస్తున్నామని చెప్పారు. ప్రకృతి సేద్యం తన కల అని చెప్పిన సిఎం....రైతుల్లో చైతన్యం తెచ్చి అనుకున్న లక్ష్యాలను సాధిస్తాం అని అన్నారు. దీనికి సహకరించాల్సిందిగా ఆ సంస్థల ప్రతినిధులను కోరారు.

## టెక్నాలజీ అభివృద్ధి చెందినా..

## ఏఐ వచ్చినా.. మనల్ని నడిపేది దేవుడే

**తిరుపతి, ఫిబ్రవరి 19:** టెక్నాలజీ ఎంత అభివృద్ధి చెందినా.. ఏఐ వచ్చినా మనల్ని నడిపేది మాత్రం దేవుడేనని ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు. తిరుపతి వేదికగా జరుగుతోన్న ఇంటర్నేషనల్ టెంపుల్స్ కన్వెన్షన్ అండ్ ఎక్స్‌పోలో బుధవారం మంత్రి నారా లోకేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నారా లోకేష్ మాట్లాడుతూ.. ఎన్టీఆర్ తిరుమలలో అన్నదానం ప్రారంభించారని.. సీఎం నారా చంద్రబాబునాయుడు ప్రాణ దానము ప్రారంభించారని గుర్తు చేశారు. పిల్లలకు ఫోన్లు ఐపాడ్‌లు ఇచ్చి పుస్తకాలకు దూరం చేస్తున్నామని ఈ సందర్భంగా ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అయితే తన కుమారుడు దేవాన్ష్‌కు మాత్రం సెల్ ఫోన్ ఇవ్వడం లేదని.. దేవుడు పుస్తకాలు ఇస్తున్నామన్నారు. మన దేవుళ్ల గురించి మన పిల్లలకు చెప్పాల్సిన బాధ్యత మనపై ఉందని స్పష్టం చేశారు. దేశ ప్రధాని వసుదైక కుటుంబం గురించి ఇచ్చిన పిలుపు ఆదర్శప్రాయమైనదని అభివర్ణించారు. అందరూ కలిసి మన సంస్కృతిని కాపాడాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. అయితే వాట్సప్ ద్వారా ఆలయాల్లో సేవలు పొందేలా ఏపీలో సేవలు ప్రారంభించామని మంత్రి నారా లోకేష్ వివరించారు. ఇక ఆలయాలు, ఆలయాల్లో పని చేసే ఉద్యోగుల జీవితాల్లో వెలుగుల కోసం చంద్రబాబు నాయుడు అనేక చర్యలు చేపట్టారన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న దేవాదాయ శాఖ మంత్రుల సమావేశంలో ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని ఆయన నొక్కి చెప్పారు. ఆలయాల ఉన్నతి కోసం ఒకరి నుంచి ఒకరు నేర్చుకోవాలన్నారు. అలాగే తిరుమలలో శ్రీవారి దర్శనానికి వచ్చే భక్తులు బారులు తీరకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. తిరుమలలో టికెట్ బుకింగ్, ఆలయ సర్వీసులు మరింత సరళతరం చేస్తామన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఆన్‌లైన్ సేవలు అందుబాటులోకి వచ్చాయని, భక్తులను ఆలయాలకు మరింత చేరువ చేసే దిశగా చర్యలు చేపడతామని స్పష్టం చేశారు. డ్రోన్లు, ఏఐ వినియోగం ద్వారా భక్తుల రద్దీ నియంత్రణకు చర్యలు తీసుకుంటామన్నారు. తిరుపతి ఘటన దృష్ట్యా భక్తులకు ఇబ్బందులు లేకుండా చూడాలని సీఎం ఆదేశించారని తెలిపారు. ఈ ఎక్స్‌పోలో భాగంగా నిపుణుల మధ్య ఆలయాలపై చర్చలు, వర్క్‌షాపులు నిర్వహించారు. మరోవైపు మంత్రి నారా లోకేష్ తిరుపతిలో బుధవారం పర్యటించారు. ఈ సందర్భంగా మధ్యాహ్నం మల్టీ పర్పస్ ఇండోర్ స్టేడియం ప్రారంభించారు. అనంతరం విద్యార్థినులతో నారా లోకేష్ ముఖా ముఖి కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే పార్టీ కార్యకర్తలతో సైతం ఆయన సమావేశమయ్యారు.

# సీఎం రేఖా గుప్తా

-మొదటిపేజీ తరువాయి

బుధవారం జరిగిన శాసనసభాపక్ష సమావేశంలో బీజేపీ ఎమ్మెల్యేలు రేఖా గుప్తను తమ నాయకురాలిగా ఎన్నుకున్నారు. ఈ సమావేశానికి బీజేపీ అధిష్టానం ప్రతినిధులుగా మాజీ కేంద్ర మంత్రి రవిశంకర్ ప్రసాద్, బీజేపీ కార్యదర్శి ఓం ప్రకాశ్ ధన్‌కర్ హాజరయ్యారు. సీఎం రేసులో ముందున్నారని ప్రచారం జరిగిన పర్వేశ్ వర్మ, విజేంద్ర గుప్త ఆమె పేరును శాసనసభాపక్ష నాయకురాలిగా ప్రతిపాదించారు. ఆ వెంటనే ఎమ్మెల్యేలంతా అంగీకరించారు. అనంతరం రేఖా గుప్త ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనాను కలిశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఏర్పాటుకు సక్సేనా ఆమెను ఆహ్వానించారు. గురువారం మధ్యాహ్నం ఢిల్లీ రామ్‌లీలా మైదానంలో ప్రమాణ స్వీకార కార్యక్రమం జరగనుంది. దీనికి ప్రధాని మోదీ, బీజేపీ, ఎన్డీయే పాలిత సీఎంలు, డిప్యూటీ సీఎంలు హాజరుకానున్నారు. ప్రమాణ స్వీకారం కోసం ఢిల్లీలో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు.

**తొలిసారి ఎమ్మెల్యేకు అదృష్టం**

1974 జులై 19న హర్యానాలోని జుల్నాలో రేఖా గుప్త జన్మించారు. ఆ తర్వాత రెండేళ్లకే ఆమె తండ్రి ఉద్యోగరీత్యా ఢిల్లీకి వచ్చారు. దీంతో ఆమె విద్యాభ్యాసమంతా ఢిల్లీలోనే సాగింది. 1992లో దౌలత్ రామ్ కాలేజీలో ఏబీవీపీలో చురుకైన పాత్ర పోషించారు. న్యాయవాద విద్యనభ్యసించారు. 1996-97లో ఏబీవీపీ తరఫున ఢిల్లీ యూనివర్సిటీ స్టూడెంట్స్ అధ్యక్షురాలిగా గెలిచారు. ఢిల్లీ పితంపురా కౌన్సిలర్‌గా గెలిచి, ఆ తర్వాత మేయర్‌గా పని చేశారు. 2015, 2020 ఎన్నికల్లో షాలీమార్ బాగ్‌లో బీజేపీ నుంచి పోటీ చేసి ఓటమి పాలయ్యారు. తాజా ఎన్నికల్లో 29,595 ఓట్ల తేడాతో ఆప్ అభ్యర్థి వందనపై తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచారు.

**ఢిల్లీ నాలుగో మహిళా సీఎం**

రేఖా గుప్తా ఢిల్లీకి నాలుగో మహిళా ముఖ్యమంత్రిగా సేవలు అందించనున్నారు. గతంలో బీజేపీ నుంచి సుష్మా స్వరాజ్, కాంగ్రెస్ తరఫున షీలాదీక్షిత్, ఆమ్ ఆద్మీ నుంచి అతిశీ ముఖ్యమంత్రులుగా పనిచేశారు. నాలుగో మహిళా ముఖ్యమంత్రిగా రేఖా గుప్తా గురువారం ప్రమాణ స్వీకారం చేయనున్నారు

# రైతు సంక్షేమ పథకాలను అమలు చేయటంలో పూర్తిగా విఫలమైన రాష్ట్ర ప్రభుత్వం

### పోకల వెంకటేశ్వర్లు సిపిఐ మండల కార్యదర్శి

స్వర్ణసాగరం సూర్యాపేట జిల్లా ఫిబ్రవరి / 19

అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ రైతులకు ఇచ్చిన హామీలను అధికారం లోకి వచ్చిన తర్వాత అమలు చేయడంలో పూర్తిగా విఫలమైనరని సిపిఐ మండల కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు అన్నారు. గరిడేపల్లి మండలం గానుగబండ రైతు వేదిక వద్ద సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా చేసి అనంతరం ఏవో త్రివేణి కి వినతిపత్రం సమర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి రెండో సంవత్సరం అవుతున్న రైతులకు పెట్టుబడి సహాయంగా ఇస్తానన్న ఎకరాకు పదిహేను వేల రూపాయలు సంవత్సరానికి ఇంతవరకు అమలు చేయలేదని,రైతు భరోసా అమలు కోసం మంత్రులతో కమిటీలు వేసి చర్చల మీద చర్చలు చేసి,అధికారులతో కూడా చర్చలు చేసి,ఈ పేరుతో సంవత్సరం కాలం జాప్యం చేసి,ఆ తర్వాత ఈ మధ్యకాలంలో అమలు చేస్తామని మళ్ళీ రైతులలో ఆశలు కల్పించి,రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి బాగా లేనందున ఎకరాకు 12 వేల రూపాయలు చొప్పున ప్రస్తుతానికి రైతుల అకౌంట్లో పైసలు జమ చేస్తామని చెప్పి,అది కూడా చేయకుండా కేవలం ఎకరాకు ఆరు వేలు రూపాయలు మాత్రమే ఇస్తూ,వాటిని కూడా జమ చేయకుండా,ఒక రైతు పైసలు జమ అయితే,ఒకరివి జమ కావటం లేదని,ఏదో ఒక కొర్రీ లు పెట్టి నిలిపివేస్తున్నారని ఆయన అన్నారు. మండలం లోని అన్ని శాఖల అధికారులతో కమిటీలు వేసి గ్రామాలలో వారం రోజులపాటు సర్వే చేసి,మళ్ళీ ఏదో ఒక కారణాలు చూపి రైతు భరోసా ను నిలిపివేయటం ప్రభుత్వానికి తగదని ఆయన అన్నారు.గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చినా,మీరు ఎన్నికల సమయంలో చేసిన వాగ్దానాలు అమలు చేయటం మీ బాధ్యత అని ఆయన అన్నారు.రైతు రుణమాఫీ కూడా ఆగస్టు 15 వరకే పూర్తిగా మాఫీ చేస్తామని చెప్పి నేటికీ కూడా రైతుల రుణాలు అన్ని మాఫీ కాలేదని ఇంకా జాప్యం చేయటం ప్రభుత్వానికి తగదని ఆయన అన్నారు.రుణమాఫీ పూర్తికాకుండానే పూర్తయిందని కొంతమంది మంత్రులు చెప్పటం ప్రభుత్వానికి సిగ్గుచేటని ఆయన అన్నారు.అందరికీ అన్నం పెట్టే రైతులు విషయంలో ప్రభుత్వం జిమ్మిక్కులు చేయకుండా రాజకీయాలు చేయకుండా అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఏదైతే హామీ ఇచ్చినారు వాటిని అమలు చేసి తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని లేకుంటే రైతుల ఆగ్రహానికి ప్రభుత్వం గురికాక తప్పదని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు కడియాల అప్పయ్య,కుందూరు వెంకటరెడ్డి, ఏఐవైఎఫ్ నాయకులు,పంగ సైదులు,మెండే లింగరాజు,షేక్ ఖాసిం,రామాచారి,రామచంద్రయ్య,షైక్ పెదకాసిం, పసుపులేటి సైదులు, తదితరులు పాల్గొన్నారు.



# “కూటమిపాలనలో స్థానిక సంస్థలు బలోపేతం”

### వైసీపీ పాలనలో ‘నిర్వీర్యం’
### మీడియా సమావేశంలో నేతలు

నెల్లూరు స్వర్ణ సాగరం ఫిబ్రవరి 19

టిడిపి పాలనలో స్థానిక సంస్థలు బలోపేతం అయ్యాయనివైకాపాలనలో నిర్వీర్యం అయినట్లుఏపీ సర్పంచుల సంఘం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గోపిరెడ్డి పావని నరుకూరు ఎంపీటీసీసభ్యులు కొణతంరఘు బాబు సర్వేపల్లి నియోజకవర్గసర్పంచుల సంఘంఉపాధ్యక్షురాలు చిట్టేటి కవితకొత్తపాలెం మాజీ సర్పంచ్ చేవూరు శ్రీనివాసులు ఏపీ పంచాయతీ రాజ్ ఛాంబర్ రాష్ట్ర కార్యదర్శి గోపిరెడ్డి వెంకటేష్ యాదవ్ పార్లపల్లి సర్పంచ్ గూడూరు శ్రీనివాసులుబుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో పేర్కొన్నారు వైసీపీ పాలనలో సర్పంచులు ఉత్సవిగ్రహాలుగా మారారని గ్రామాలలో వారికి సరైన గౌరవం లేకుండా చేశారన్నారుపంచాయతీలకు కేటాయించిన నిధులు పక్కదారి పట్టించారనిచేసిన పనులకు పలువురు బిల్లులు రాక ఆత్మహత్యలకు పాల్పడిన సంఘటనలు ఉన్నాయని వారు పేర్కొ న్నారు.జాతీయ ఉపాధి హామీ పనులు దుర్వినియోగం చేశారని వారు ఆరోపించారుప్రస్తుత కూటమిపాలన ద్వారా పంచాయతీలకు నిధులు రావడంతో పాటు బిల్లులు సక్రమంగా చెల్లిస్తున్నారని సర్పంచులు గ్రామాలలో తలెత్తుకొని తిరుగుతున్నారని వారు తెలిపారు.పల్లెల అభివృద్ధికి బాటలు వేసిన కూటమిపాలన ద్వారా స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు ప్రజల కోసం పని చేస్తూ ముందుకు పోతున్నారని తెలిపారు




# దారిద్ర్యరేఖ కు దిగువనున్న వారిని సర్వే ద్వారా మార్చి 02 లోపు గుర్తించండి :జిల్లా కలెక్టర్



### పి 4 పబ్లిక్ ప్రైవేట్ పీపుల్ పార్ట్నర్ షిప్ విధానం ద్వారా అట్టడుగు స్థాయి ప్రజల ఆర్థిక సాధికారతకు చర్యలు .

చిత్తూరు, స్వర్ణ సాగరం,ఫిబ్రవరి 19 జిల్లాలో దారిద్ర్య రేఖకు దిగువనున్న వారిని మార్చి 02 లోపు గుర్తించి పి4 విధానం ద్వారా వారి ఆర్థిక సాధికారతకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం జిల్లా సచివాలయంలోని సమావేశ మందిరంలో పి4 విధానం (పబ్లిక్ ప్రైవేట్ పీపుల్ పార్ట్నర్ షిప్) ద్వారా పేదలకు ఆర్థిక సాధికారత చేకూర్చడానికి జీవన ప్రమాణాలలో అట్టడుగు స్థాయిలో గల 20 శాతం మంది నిరుపేదలను గుర్తించడానికి నిర్వహించ నున్న సర్వే పై జిల్లా కలెక్టర్ మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడిఓ లకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా పరిపుష్టంగా ఉన్న వారి సహకారంతో అట్టడగు స్థాయిలో ఉంటూ జీవించడానికి కనీస సౌకర్యాలు లేని వారి జీవన ప్రమాణాలు మెరుగుపరచడానికి పి4 విధానాన్ని (పబ్లిక్ ప్రైవేట్ పీపుల్ పార్టనర్ షిప్) అవలంభిస్తున్నదన్నారు. దారిద్ర్యరేఖకు దిగువనున్న వారిని గుర్తించడం కోసం రాష్ట్ర ప్రభుత్వం సూచించిన ప్రమాణాలను అనుసరించి ఫిబ్రవరి 20 నుండి మార్చి 02 వరకు సర్వే చేపట్టి వివరాలను ఆన్ లైన్ పోర్టల్ ద్వారా నమోదు చేయాలని మున్సిపల్ కమిషనర్ లు, ఎంపిడిఓ లను ఆదేశించారు. దారిద్ర్యరేఖకు దిగువనున్న వారిని గుర్తించడంలో భాగంగా పక్కా గృహం, విద్యుత్ సౌకర్యం, ఎల్పిజి గ్యాస్ కనెక్షన్, స్థిర, చర ఆస్తులు లేని వారిని గుర్తించి అర్హులుగా చేర్చాలన్నారు. గ్రామ/వార్డు సచివాలయాలలో గతంలో నిర్వహించిన ఇంటింటి సర్వే ద్వారా సేకరించిన సమాచారం ను అనుసంధానం చేసుకోవాలని సూచించారు. ఈ సమీక్ష కు సిపిఓ సాంబ శివా రెడ్డి, డిఎల్డిఓ రవికుమార్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు..

# చెత్త సంపద కేంద్రాలను వినియోగంలోకి తీసుకురావాలి

### డిఎల్ పీఓ రవీంద్రబాబు

స్వర్ణ సాగరం ఓజిలి ఫిబ్రవరి 19:



గ్రామాలను పరిశుభ్రంగా ఉంచేందుకు చెత్త సంపద కేంద్రాలను వినియోగం తీసుకురావాలని డిఎల్ పీఓ రవీంద్రబాబు తెలిపారు. మండలంలోని కురుగొండ, మానమాల, వెంకటరెడ్డి పాలెం కొడవలిపాడు గ్రామాల్లోని చెత్త సంపద కేంద్రాలను బుధవారం అయిన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని చెత్త సంపద కేంద్రాలను రెండు రోజుల్లో వినియోగంలోకి తీసుకురావాలని ఆదేశించారు. చెత్త సంపద కేంద్రాలను వినియోగంలోకి తీసుకురాని పంచాయతీ కార్యదర్శులు పై శాఖ పరమైన చర్యలను చేపడతామని తెలియజేశారు. గ్రామాల్లోని ప్రజలు చెత్తను చెత్త సంపద కేంద్రాలకు తరలించేందుకు పారిశుధ్య కార్మికులను నియమించామన్నారు. ప్రజలు చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా చెత్త కుండీలలో వేయాలని తెలియజేశారు. పంచాయతీ కార్యదర్శులు సర్పంచ్ లతో చర్చించి అన్ని కేంద్రాలను వినియోగంలో తీసుకుని వచ్చి పరిశుభ్రంగా ఉంచేందుకు అన్ని చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఈఓపిఆర్డి ఎం రేణుక, పంచాయతీ కార్యదర్శులు వెంకయ్య, సుమ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఏప్రిల్ 6నడాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల కళాశాలల ద్వారా బాలికలకు ప్రవేశ పరీక్ష

### 5 వ తరగతిఇంటర్ మొదటి సంవత్సరంఎంపికలు
### నెల్లూరు జిల్లా సమన్వయ అధికారిణిపద్మజ వెల్లడి

నెల్లూరు స్వర్ణ సాగరం ఫిబ్రవరి 19

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల కళాశాలలద్వారా బాలికలకు 5 తరగతి ఇంటర్ మొదటి సంవత్సరం ప్రవేశపరీక్షఏప్రిల్ 6న నిర్వహిస్తున్నట్లు జిల్లాగురుకులాల సమన్వయ అధికారిణిటి పద్మజ తెలిపారుజిల్లాలోని మొత్తం 6కళాశాలల సీట్ల వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి.ఆంగ్ల మాధ్యమం ద్వారా 8 కళాశాలలో భాగంగా పెద్ద పవనిలో మొత్తం 80 సీట్లకు గాను 40 బైపిసి 40 ఎంపీసీ ముత్తుకూరు బుచ్చిరెడ్డిపాలెం (రామచంద్రాపురం )కోడూరు సంగం కళాశాలలో బైపిసి 40 ఎంపీసీ 40 సీట్లు ఉన్నాయిరాపూరు కండలేరులో 80 సీట్లకు గాను 40ఎం ఈ సి 40 సి ఈ సి ఉన్నాయి.బోగోలు ఆదూరు పల్లి లో80 సీట్లు ఉన్నట్లు తెలిపారు.నిబంధనలకు లోబడిమార్చి 6 తేదీ లోపల సంబంధిత వెబ్సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని కోరారు ఆయా కళాశాలల ప్రిన్సిపాల్సు నుసంప్రదించాలని సూచించారు ఏప్రిల్ 4 ఉదయం 10 గంటలనుంచి 12 గంటల వరకుఐదవ తరగతి ప్రవేశ పరీక్ష మధ్యాహ్నంఇంటర్ మొదటి సంవత్సరం ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లుతెలిపారు.

# పెన్నకి చెరువుకు 12 లక్షల చేప పిల్లలు విడుదల





కోట స్వర్ణసాగరం ఫిబ్రవరి 19

కోట మండలంనెల్లూరుపల్లి కొత్తపాలెంలో గూడూరు నియోజకవర్గం శాసన సభ్యులు డాక్టర్ పాశిం సునీల్ కుమార్ ఆదేశాలతో రాష్ట్ర ప్రభుత్వం పి.ఎం.ఎం.ఎస్.వై పథకం ద్వారా 2024–25 సంవత్సరమునకు సంబంధించి నెల్లూరు పల్లి కొత్తపాళెం పెన్నకి చెరువుకు తిరుపతి జిల్లా రైతు కార్యదర్శి నెల్లూరు మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం 12 లక్షల చేప పిల్లలు విడుదల చేశారు. ఈ సందర్భంగా నెల్లూరు మోహన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను అమలు చేసిందని,పెన్నకి చెరువుకు 12 లక్షల చేప పిల్లలను విడుదల చేయడం ఆనందంగా ఉందన్నారు. ఈ చేపలు పెంపకం ద్వారా గిరిజన గంగపుత్రులకు జీవనోపాధి లభిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ జె.జె రావు,ఎంపీడీవో వేణు,తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు దశరథ రామిరెడ్డి,పలగాటి భాస్కర్ రెడ్డి,మారం రెడ్డి శ్రీధర్ రెడ్డి,తిరుపతి జిల్లా మైనార్టీ అధ్యక్షులు షేక్ జలీల్ అహ్మద్,ఎంపీటీసీ సభ్యులు దారా సురేష్,షంషుద్దీన్,నారాయణ, పలగాటి జితేంద్ర రెడ్డి,కోకర్ల మధు యాదవ్,నౌషద్,బాబు, సిద్ధపరెడ్డి పోలమ్మ,కోట మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

తిరుపతి

చిత్తూరు నెల్లూరు అనంతపురం

విలేకరులు కావలెను

సంప్రదించండి : 9440352036

# సురుటుపల్లి ఆలయంలో వైభవ్వేతంగా ధ్వజారోహణం.



నాగలాపురం -స్వర్ణ సాగరం,ఫిబ్రవరి 19:

నాగలాపురం మండలం సురుటుపల్లి శ్రీ పల్లికొండేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు కన్నుల పండుగగా కొనసాగుతోంది.ఇందులో భాగంగా రెండో రోజు బుధవారం ఆలయంలో వైభవ్వేతంగా ధ్వజారోహణం నిర్వహించారు.ఆలయ కార్యనిర్వహణ అధికారి లత ఆధ్వర్యంలో ఆలయ ప్రధాన అర్చకులు కార్తికేసన్,రుద్రమూర్తి, సుబ్బారావు,సతీష్ తదితరుల బృందం ధ్వజారోహణ పూజ ప్రక్రియను చేశారు. ఈ నేపథ్యంలో ఉదయం 11: 30 గంటల నుంచి 12 గంటల లోపు వృషభ లగ్నం సుముహూర్తాన ధ్వజస్తంబ ధ్వజారోహణ పూజా క్రతువును చేశారు. అంతకుమునుపు ధ్వజస్తంభానికి పాలు, తేనె వంటి పంచామృతరాలతో అభిషేకం నిర్వహించి అగ్ని,గాలి వంటి పంచభూతాలుగా అన్న ప్రసాదం నైవేద్యంగా సమర్పించారు.అనంతరం త్రిశూర డమరుక స్వరూపాలుగా నందీశ్వరుని చిత్రపటాన్ని మంగళ వాయిద్యాలు,హర హర శంభో శంకర అంటూ భక్తుల నినాదాలు మధ్య అర్చక బృందం ధ్వజస్తంభం వద్దకు తీసుకు వచ్చారు.ధ్వజం స్తంభం చుట్టూ దర్భను చుట్టిన తర్వాత నందీశ్వరుని చిత్రపటాన్ని ధ్వజసంభ శిఖరబాగాన ప్రతిష్టించి,అనంతరం మహాదేపారాధన చేశారు.అంతమునుపు ఉదయం 9 గంటలకు యధావిధిగా పంచమూర్తులకు అభిషేకాలు నిర్వహించి పుష్పాలంకరణ చేసిన తర్వాత దీపారాధన చేశారు. సాయంత్రం 6 గంటలకు యాగశాల పూజ,పూర్ణాహుతి వంటి పూజా క్రతవులను శాస్త్రక్తంగా నిర్వహించారు. రాత్రి 7 గంటలకు ఉత్సవ మూర్తులు పల్లకి వాహనంపై పురవీధుల గుండా ఊరేగుతో భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు.ఆలయంలో రెండో రోజు కొనసాగిన పూజా క్రతువులకు సంబంధించి ఉభయదారులుగా పిచ్చాటూరు మండలం గోవర్ధనగిరి చెందిన మాజీ ఎమ్మెల్సీ జయచంద్ర నాయుడు కుటుంబ సభ్యులు వ్యవహరించారు.ధ్వజారోహణ గ్రామోత్సవాల పాల్గొన్న భక్తులందరికీ ఆలయ నిర్వాహకులు తీర్థ ప్రసాదలను పంపిణీ చేశారు.

# కారు బోల్తా తృటిలో తప్పిన ప్రమాదం





పెళ్లకూరు స్వర్ణసాగరం ఫిబ్రవరి 19.

71నంబరు జాతీయ రహదారి మార్గంలో ఎగువచావలి గ్రామం వద్ద కారు బోల్తాపడడంతో వైయస్సార్ కాం గ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మద్దాల సోమశేఖర్ రెడ్డికి తృటలో పెను ప్రమా దం తప్పింది. స్థానికుల సమాచారం మేరకు వివరాలు. శ్రీకాళహస్తి సమీపంలోని స్టోన్ క్రషర్ లో పనులు ముగించుకుని తిరిగి నాయుడుపేటకు కారులో వెళుతుండగా మార్గమధ్యలో ఎగువ చావలి గ్రామం వద్ద ప్రమాదవశాత్తు కారు బోల్తా పడింది. స్థానికులు గుర్తించి కారులో ఇరుక్కున్న సోమశేఖర్ రెడ్డిని వెలుపలకు తీశారు. సోమశేఖర్ రెడ్డికి ఎలాంటి గాయాలు లేకుండా సురక్షితంగా బయటపడడంతో కుటుంబ సభ్యులు పార్టీ నాయకులు ఊపిరి పీల్చుకున్నారు. సమాచారం తెలుసుకున్న డిసిసిబి మాజీ చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి, ఎంపీపీ పోలంరెడ్డి శేఖర్ రెడ్డి, నాయకులు రామలింగారెడ్డి, మల్లికార్జున్ రెడ్డి, అనిల్ కుమార్ రెడ్డి, సతీష్ రెడ్డి, కృష్ణయ్య తదితరులు సోమశేఖర్ రెడ్డి పరామర్శించారు.

# నేడు టిడిపి ప్రత్యేక సమావేశం....

పెళ్లకూరు స్వర్ణసాగరం ఫిబ్రవరి 19.

మండల కేంద్రమైన పెళ్ళకూరులోని చాగడం లలితమ్మ భాస్కరరావు మెమోరియల్ ట్రస్ట్ నందు గురువారం సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ ఆధ్వర్యంలో మాజీ ఎంపీ, టీడీపీ నియోజకవర్గ ఇంచార్జి నెలవల సుబ్రహ్మణ్యం పర్యవేక్షణలో మండల తెలుగుదేశం పార్టీ సమీక్షా సమావేశం జరుగనున్నట్లు ఆ పార్టీ మండల అధ్యక్షుడు సంచి కృష్ణయ్య తెలిపారు.తెలుగుదేశం పార్టీ బూత్ ఇంచార్జి లు, యూనిట్ ఇంచార్జి లు, క్లస్టర్ ఇంచార్జి లు నాయకులు, కార్యకర్తలు మరియు వివిధ పదవుల్లో మండలం నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న నాయకులు అందరూ పాల్గొనవల్సింది కోరారు.

# కోటలో ఘనంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి



కోట స్వర్ణసాగరం ఫిబ్రవరి 19

మండల కేంద్రమైన కోటలో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని ఘనంగా నిర్వహించారు.స్థానిక గ్రంథాలయం ఎదురుగా కొందరు యువకులు వ్యాపారులు శివాజీ మహరాజ్ చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పూలతో నివాళి అర్పించారు. భారతదేశం గర్వించదగిన మహా నేత ఛత్రపతి శివాజీ మహరాజ్ అని,ధీరత్వానికి శౌర్యానికి, మాతృభక్తికి,దేశభక్తికి ప్రతీక అని పేర్కొంటూ స్వీట్లు చాక్లెట్లు పంపిణీ చేశారు.ఛత్రపతి శివాజీ మహరాజ్ ని నేటి యువత స్ఫూర్తిగా తీసుకొని తమ తమ కార్యక్రమాలతో పాటు దేశంలో జరుగుతున్న మంచి,చెడుల పట్ల కూడా దృష్టి సారించి అవసరమైన సమయంలో తగిన విధంగా స్పందించాలని అభిప్రాయ పడ్డారు.ధైర్యం పరాక్రమానికి నిలువెత్తు రూపమైన ఛత్రపతి శివాజీ మహరాజ్ అందరికీ ఆదర్శనీయుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తూపిలి రాధాకృష్ణారెడ్డి,మారం ఏడుకొండలు, అల్లం బాబు,గూడూరు కృష్ణ, వల్లమేటి సుధీర్,షేక్ నౌషాద్, కుదురు కోటేశ్వరరావు,గుమ్మడి చంద్ర,ఎస్కె మున్నా,కోట శివప్రసాద్, సి.హెచ్ పద్మనాభం,పి.బషీర్ పాల్గొన్నారు.

# 21 నబిసి రుణాల దరఖాస్తుదారులకు ఇంటర్వ్యూలు

### ఎంపీడీవో వెల్లడి

తోటపల్లి గూడూరుస్వర్ణ సాగరం ఫిబ్రవరి 19



మండల పరిషత్ కార్యాలయంలో 21 శుక్రవారం 11 గంటలకు బీసీ కార్పొరేషన్ ద్వారా మూ వివిధ పథకాలకు దరఖాస్తు చేసుకున్న 327 మందికి ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో కే వెంకటేశ్వర్లు తెలిపారుదరఖాస్తుదారులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతోటి హాజరు కావాలన్నారువారి వారి అర్హతలను బట్టి మండలానికి కేటాయించిన 30 యూనిట్లు ఐదు బ్యాంకులు తోటపల్లి గూడూరు పేడూరు నరుకూరు ఎస్ బి ఐకోడూరు కెనరా బ్యాంక్ ఈ దూరుపినాకిని గ్రామీణ బ్యాంక్ ద్వారా అందజేస్తామని ఆయన తెలిపారుదరఖాస్తుదారులు నిర్ణీత సమయానికి తగిన ఒరిజినల్ పత్రాలతోటి ఇంటర్వ్యూకు హాజరు కావాలన్నారు

# బస్సులో ప్రయాణిస్తూ వ్యక్తి మృతి

వరదయ్యపాలెం స్వర్ణ సాగరం ఫిబ్రవరి 19



బస్సులో ప్రయాణిస్తూ గుండెపోటుకు గురై మృతి చెందిన అయ్యప్ప 45 శ్రీకాళహస్తి నుండి తడ వెళుతున్న శ్రీ కాళహస్తి ఆర్టిసి డిపో బస్సు ఎక్కిన అయ్యప్ప, శ్రీకాళహస్తి నుండి చెన్నై వెళుతున్న బస్. మృతుడు తడ కు టికెట్ తీసుకొని ప్రయాణిస్తున్న సందర్భంగా బుచ్చినాయుడు కండ్రిగ కరాణి మిట్ట వద్ద ఒక్కసారిగా గుండే పోటుకు గురై అయ్యప్ప ప్రయాణిస్తున్న బస్సులోని మృతి చెందడం జరిగింది, మృతుడు అయ్యప్ప శ్రీ కాళహస్తి మండలం మాద మాల దళిత వాడ అని ఆధార్ లో ఉంది..సమాచారం అందుకున్న .వరదయ్యపాలెం పోలీసులు హుటాహుటిన వరదయ్యపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్దకు చేరుకొని వివరాలను సేకరించి దర్యాప్తు చేస్తున్నారు

# అగ్రికల్చర్ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ని కలిసిన కదిరి పార్థసారథి



సి యస్ పురం, స్వర్ణసాగరం, ఫిబ్రవరి 19:

ఆచార్య ఎన్ జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ డాక్టర్ ఆర్. శారద జయలక్ష్మి దేవి అధ్యక్షతన బుధవారం గుంటూరు లాం లో ప్రైవేటు వ్యవసాయ కళాశాల ల కరస్పాండెంట్ ల సమావేశం జరిగింది. ఈ సమావేశం లో ప్రైవేటు వ్యవసాయ కళాశాల ల కరస్పాండెంట్స్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రైవేటు వ్యవసాయ కళాశాలల అభివృద్ధికి అవసరమైన సహాయ సహకారాలు అందించి ప్రైవేటు వ్యవసాయ కళాశాలల అభివృద్ధికి తోడ్పడాలని వైస్ చాన్సలర్ డాక్టర్ ఆర్ శారద జయలక్ష్మిని కోరి తదితర అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో సిఎస్ పురం కదిరి బాబురావు వ్యవసాయ కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ కదిరి పార్థసారథి, మాజీ మంత్రి వర్యులు, శ్రీకృష్ణదేవరాయ వ్యవసాయ కళాశాల కరస్పాండెంట్ పల్లె రఘునాథ రెడ్డి, ఏచెర్ల కళాశాల కరస్పాండెంట్ మూర్తి, ఎన్ యస్ కళాశాల కరస్పాండెంట్ చంద్రమౌళి, జెసి దివాకరరెడ్డి కళాశాల కరస్పాండెంట్ జానికి రాము రెడ్డి, బద్వేల్ కళాశాల కరస్పాండెంట్, తదితరులు పాల్గొన్నారు.

# “మరపురాని మధురమైన ది ‘మాతృభాష’

### నెల్లూరు జిల్లా రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ పాతూరి అన్నపూర్ణ

నెల్లూరు స్వర్ణసాగరం ఫిబ్రవరి 19

మరిచిపోలేని మధురమైన అందరూ నిత్యం తలచుకొనేమాతృభాషనుఎంతో గౌరవిస్తూ ప్రేమించి ఆదరించాలని నెల్లూరు జిల్లా రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ పాతూరి అన్నపూర్ణ అన్నారు. బుధవారం నారాయణ డెంటల్ కళాశాలలో అంతర్జాతీయ మాతృభాష దినోత్సవ సందర్భంగా ఏర్పాటైన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ మాతృభాష తల్లిలాంటిదని సొంత భాష నేర్చుకున్న తర్వాత అన్ని భాషలు నేర్చుకునే వీలుంటుందన్నారు. రష్యా జర్మనీ చైనా దేశాలలో మాతృభాషలో చదివిన వారు ఎంతో ఉన్నత స్థాయికి చేరుకున్నారనిశాస్త్రవేత్తలుగా మారారని ఆమె అన్నారు. మనదేశంలో కూడా మాతృభాషలో చదివి ఉన్నత స్థాయికి చేరిన వారు కోకొల్లలు అని ఆమె పేర్కొన్నారు. చిన్నతనం నుంచి మాతృభాష పై అభిమానం పెంచేందుకు తల్లిదండ్రులు ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు. మాతృభాషలో చదివిన విద్యార్థులను ప్రోత్సహించాలని ఉద్యోగాలలో ప్రాధాన్యత ఇవ్వాలని ఆమె కోరారు. తమిళనాడు కర్ణాటక రాష్ట్రాల వల్లనే మన రాష్ట్రంలో కూడా ఉద్యోగాలలో ప్రోత్సాహం కల్పించాలన్నారు. ప్రభుత్వ పథకాలు ప్రకటనలు తెలుగులోనే రావాలని ఆమె విజ్ఞప్తి చేశారు. తెలుగు కవితల పోటీల్లో పాల్గొని ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఈ సందర్భంగా సత్కరించారు..ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ అజయ్ రోనాల్డ్. హెచ్వైడి డాక్టర్ కన్నన్. నెల్లూరు జిల్లా రచయితల సంఘం అధ్యక్షుడు జయప్రకాష్.భారతి.ములుగు లక్ష్మీ మైధిలి ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు



# పట్టభద్రుల ఎన్నికల అవగాహనా ప్రచార కార్యక్రమం నిర్వహించిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు

కొయ్యలగూడెం ఫిబ్రవరి 18 స్వర్ణ సాగరం

కొయ్యలగూడెం మండలంలో సాయి రాకేష్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ గవరవరం, జిల్లా పరిషత్ పాఠశాల పొంగుటూరు లో పోలవరం ఎమ్మెల్యే చిర్రి.బాలరాజు మరియు ఏమ్మెల్సీ అబ్జర్వర్ పుచ్చకాయల విజయ్ తో కలిసి పట్టభద్రుల ఎన్నికలు అవగాహన మరియు ప్రచార కార్యక్రమం నిర్వహించారు ఏమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ ప్రతి ఒక ఓటరు ఎన్డిఏ కూటమి అభ్యర్థి పేరా బత్తుల రాజశేఖర్ ని గెలిపించాలని అభ్యర్థించండం జరిగింది .ఈ కార్యక్రమంలో పోలవరం టిడిపి కన్వీనర్ మరియు ట్రై కార్ చైర్మన్ బోరగం శ్రీను , నియోజకవర్గ బిజెపి కన్వీనర్ నిర్మల కిషోర్ , ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి కరటం సాయి కార్యదర్శి రవి మండల ప్రెసిడెంట్ తోట రవి టౌన్



ప్రెసిడెంట్ మాదేపల్లి శీను మాజీ ఏఎంసీ చైర్మన్ పారేపల్లి రామారావు నరేష్ భాస్కర్ ఎన్ డి ఏ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉచిత రక్త పరీక్షలు స్వీకరణ



నాగలాపురం -స్వర్ణసాగరం, ఫిబ్రవరి 19:

తిరుపతిలోని పెళ్ళకూరు ఉన్న చాగణం లలితమ్మ ,భాస్కర్ రావు మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నాగలాపురం మండలం టి.పి.కోట,బీరకుప్పం గ్రామాలలో ఉచిత రక్త పరీక్ష నమూనాలను మధు,శీను గ్రామస్తుల నుండి స్వీకరించారు.ఈ సందర్భంగా సిబ్బంది మాట్లాడుతూ రక్త పరీక్ష స్వీకరించి పరీక్షించి వ్యాధులకు సంబంధించిన ఫలితాలను ఉచితంగా ఇస్తామని తెలిపారు. ఆరోగ్య శాఖ సిబ్బంది ఏఎన్ఎం,ఆశా వర్కర్లు సహకరించారని వారి ద్వారా విజయవంతం అయ్యిందని ట్రస్ట్ సభ్యులు తెలిపారు.

# స్పందించిన పంచాయతీ అధికారులు

## డ్రైనేజీ కాలువ పూడిక తీత హ్యాండ్ బోర్ కు మరమ్మతులు

స్వర్ణ సాగరం ఎఫెక్ట్

కోట స్వర్ణసాగరం ఫిబ్రవరి 19

కోట మండలం శ్యామసుందరపురం కాలనీలో ఉన్న స్మశాన వాటికలో చేతి నీటి పంపు మరమతులకు లోనై ఉందని,అదేవిధంగా కాలనీలో డ్రైనేజీ కాలవలో పేరుకుపోయిన చెత్త వలన వ్యర్థ నీరు ఇండ్లలోకి చేరుతుందని బుధవారం స్వర్ణసాగరం దినపత్రికలో ప్రచురితమైన పంచాయతీ అధికారుల్లారా స్పందించండి అనే వార్తకు స్పందించిన కోట ఎంపీటీసీ సభ్యులు షేక్ శంషుద్దీన్ ఈ సమస్య గురించి అధికారులకు తెలియజేసి తానే దగ్గరుండి పంచాయతీ కార్మికులచే డ్రైనేజీ కాలువలను శుభ్రం చేయించి,స్మశాన వాటికలో ఉన్న చేతి నీటి పంపును మరమ్మతులు చేయించారు.ఈ సందర్భంగా కాలనీవాసులు తమ సమస్యను పరిష్కరించినందుకు కృషి చేసిన ఎంపీటీసీ శంషుద్దీన్, ఆర్డబ్ల్యూఎస్ ఎ.ఈ అరవింద్, పంచాయతీ అధికారులకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ సుహాసిని, బోర్ మెకానిక్ రవి ఉన్నారు.





# వైసీపీ కార్యకర్త సామ్రాజ్ తండ్రి ఎం జి కి నూకతోటి రాజేష్ నివాళి



నాగలాపురం -స్వర్ణ సాగరం,ఫిబ్రవరి 19:

తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గం నాగలాపురం మండలం తూర్పు హరిజనవాడలో ఉన్న వైసీపీ కార్యకర్త సామ్రాజ్ తండ్రి రామచంద్రన్ మంగళవారం రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు.ఈ సమాచరం అందుకున్న వైయస్సార్సీపి సత్యవేడు నియోజకవర్గ సమన్వయకర్త నూకతోటి రాజేష్ స్థానిక వైసీపీ నాయకులతో కలిసి సామ్రాజ్ ఇంటికి చేరుకుని రామచంద్రన్ మృత దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం సామ్రాజ్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయనతో పాటు మండల అధ్యక్షులు అపరంజిరాజు,మేజర్ పంచాయతి సర్పంచ్ చిన్నదొరై సుధా,జెసిఎస్ మండల కన్వీనర్ మోహన్ మొదలియార్,మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు జేమ్స్,పడమర హరిజనవాడ కాబోయే ఎంపిటిసి అభ్యర్థి సుకుమార్,కోఆప్షన్ నెంబర్ మునుస్వామి, నాయకులు, రాజమణి,చార్లిన్,విమల్ రాజ్,కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రామాలలో ఫార్మర్ రిజిస్ట్రేషన్ నమోదు ప్రక్రియ పరిశీలన

### మండల వ్యవసాయాధికారి బి.సంపత్ కుమార్

సి యస్ పురం స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 19:

రైతులందరూ ఈనెల 24 వ తేదీ లోపు రైతు సేవా కేంద్రంలో ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి బి.సంపత్ కుమార్ తెలిపారు. చంద్రశేఖరపురం మండలంలోని కోవిలంపాడు మరియు పెద రాజుపాలెం, రెడ్డి గారి కొత్తపల్లి గ్రామాలలో ఫార్మర్ రిజిస్ట్రేషన్ నమోదు ప్రక్రియను పరిశీలించారు. మండల వ్యవసాయధికారి మాట్లాడుతూ ఫార్మర్ రిజిస్ట్రీ అనేది భూమి కలిగిన ప్రతీ రైతుకు ఒక ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్య ఇవ్వడం ద్వారా వ్యవసాయ సేవలను, సులభతరం పారదర్శకంగా మరింత అందుబాటులోనికి తీసుకురావడం ఈ ప్రాజెక్టు యొక్క ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఈ గుర్తింపు సంఖ్య ఉన్న రైతులకు మాత్రమే పెట్టుబడి సాయం కింద ఇచ్చేటటువంటి పిఎం కిసాన్, అన్నదాత సుఖీభవ, పంట నష్టపరిహారము, పంటల బీమా, పంట రుణాలు, వ్యవసాయ పనిముట్లపై సబ్సిడీ వర్తిస్తాయని తెలిపారు రైతు గుర్తింపు సంఖ్య అనేది రైతు రిజిస్టరీ పోర్టల్ నందు రైతు వివరాలు నమోదు చేసిన తర్వాత భూమి గల ప్రతి రైతుకు కేటాయించబడి 11అంకెల ప్రత్యేక గుర్తింపు సంఖ్య అని తెలిపారు. కావున రైతులు ఆధార్ నెంబరు, ఆధారు నెంబర్ కు లింక్ అయినటువంటి ఫోను నెంబరు మరియు పట్టాదారు పాస్



పుస్తకం లేదా 1 బి తీసుకొని మీకు దగ్గరలో గల రైతు సేవా కేంద్రం దగ్గరకు వెళ్ళినట్లయితే ఫార్మర్ రిజిస్టరీ పోర్టల్ నందు రిజిస్ట్రేషన్ చేయడం జరుగుతుందని తెలిపారు. కావున రైతులందరూ తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని తెలిపారు. అలాగే మన మండలంలో ఎక్కువమంది వలసదారులు ఉన్నారు. కావున వారందరికి కూడా ఫోన్ చేసి ఓటిపి ద్వారా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయవలెనని గ్రామ వ్యవసాయ సహాయకులకు సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి పావలి. శ్రీనివాసులు, గ్రామ వ్యవసాయ సహాయకులు హరీష్, అఖిల్ బాబు, రవికుమార్, గ్రామంలోని రైతులు పాల్గొన్నారు.

# వెలుగొండ ప్రాజెక్టుకు నిధులు కేటాయించాలి

### నేడు రైతు సంఘం ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా

సి యస్ పురం,స్వర్ణసాగరం, ఫిబ్రవరి 19.

వెలిగొండ ప్రాజెక్టుకు తగినన్ని నిధులు ఇచ్చి వెంటనే పూర్తి చేసి ఈ ప్రాంత రైతాంగాన్ని ప్రజల్ని ఆదుకోవాలని కోరుతూ నేడు అనగా 20వ తేదీ సిఎస్పురం తాసిల్దార్ కార్యాలయం వద్ద ఉదయం 10:30 కు రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా జరుగుతుంది. ఈ కార్యక్రమంలో రైతులు ప్రజలు పాల్గొని జయప్రదం చేయవలసినదిగా అధ్యక్ష కార్యదర్శులు ఏ వెంకటేశ్వర రెడ్డి ఏం రత్నారెడ్డి ప్రకటనలో తెలిపారు.

# వేలంపాటలో రూ 1లక్ష 3 వేలు పంచాయితీకి ఆదాయం

అమరాపురం స్వర్ణ సాగరం ఫిబ్రవరి 19:

మండల పరిధిలోని హేమావతి గ్రామ పంచాయతీ నందు గ్రామ పంచాయతీ సర్పంచ్ తిప్పేస్వామి మరియు విస్తరణ అధికారి (పం.రా మరియు గ్రా.అ ) నాగముని ఆధ్వర్యం లో జరిగిన బహిరంగ వేలం పాటలో వాహనాల పార్కింగ్ ఫీజు వసూలు చేయుటకు నిర్వహించిన బహిరంగ వేలంలో అధిక మొత్తం 76000/- రూపాయలకు పాట పాడి తిప్పజ్జ తండ్రి ముర్కనప్పు అను వ్యక్తి వేలం ను దక్కించుకోవడం జరిగింది. అదే విధంగా చింత ఫల సాయం కు నిర్వహించిన బహిరంగ వేలం లో అధిక మొత్తం = 27000/- రూపాయలకు అర్. నరసింహా రాజు తండ్రి రంగప్ప అను వ్యక్తి వేలం పాట పాడి దక్కించుకోవడం జరిగింది. వారపు సంత వేలం వాయిదా వేయడం జరిగిందన్నారు. ఈ



కార్యక్రమంలో గ్రామ పంచాయతీ ప్రజలు, గ్రామ పెద్దలు , ముఖ్య నాయకులు , పత్రిక విలేకర్లు, ఎంపిటిసి సభ్యులు ఓంకరప్పా, నాయకులు గొల్లమారనహల్లి రామచంద్రయాదవ్ , తాలూకా ఎస్సీ సెల్ అద్యక్షులు జయకుమార్, మాజీ ఎంపీటీసీ శివకుమార్, మాజీ సర్పంచ్ కుమార్ స్వామి, తిప్పాజ్జ, వార్డు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన బీసీ లోన్ల లబ్ధిదారుల దరఖాస్తులు పరిశీలన



**ఎంపీడీవో సాయి మనోహర్**

**ధర్మవరం స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 19:**

ప్రభుత్వ, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో బీసీ లోన్లకు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల యొక్క విద్యార్హత కుల, ఆదాయం తదితర సర్టిఫికెట్లను ఎంపీడీవో సాయి మనోహర్ ఆధ్వర్యంలో పట్టణంలోని వివిధ బ్యాంకుల మేనేజర్లు పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీవో సాయి మనోహర్ మాట్లాడుతూ మొత్తం ఈ బీసీ లోన్లకు 673 మంది లబ్ధిదారులు దరఖాస్తు చేసుకున్నారని, ఇందులో భాగంగా ఈనెల 18వ తేదీ, 19వ తేదీ దరఖాస్తుల పరిశీలనలో 512 మంది లబ్ధిదారులు హాజరు కావడం జరిగిందని తెలిపారు. ఈ లోన్ల దరఖాస్తుల పరిశీలన సజావుగా నిర్వహించడం జరిగిందన్నారు. ప్రతి లబ్ధిదారుడు సబ్సిడీ కోసం కాకుండా ఇండస్ట్రీ యూనిట్ స్థాపించాలన్న ధ్యేయంతో అందరూ ముందుకు రావాలని వారు తెలిపారు. స్వర్ణాంధ్ర ప్రదేశ్ లో భాగంగా ఈ లోన్ల ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు. స్వయం ఉపాధి పనులు చేయి తొ కొరకే ప్రభుత్వం ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలిపారు. ఈ బీసీ లోన్ల ప్రక్రియ ముఖ్య ఉద్దేశం ప్రతి ఒక్కరూ కూడా ఒక ఉపాధిని కల్పించుకొని తమ కుటుంబాన్ని పోషించుకునే అవకాశం రావడం మంచి శు భదాయకమని తెలిపారు. తదుపరి వివిధ బ్యాంకుల మేనేజర్లు ఈ లోన్ల ప్రక్రియపై తగు సూచనలు ఇచ్చి, ఈ మంచి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటే జీవితం సుఖవంతమవుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కార్యాలయ అధికారులు, సిబ్బంది, పట్టణ వివిధ బ్యాంకుల అధికారులు పాల్గొన్నారు.

# స్వయం ఉపాధి సబ్సిడీ రుణాలకు ఇంటర్వ్యూలు



**మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్**

**ధర్మవరం స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 19:**

స్వయం ఉపాధి సబ్సిడీ రుణాలకు ఈనెల 20వ తేదీ మున్సిపల్ కార్యాలయంలో ఉదయం 10 గంటలకు, మధ్యాహ్నం 3 గంటలకు రెండు దపాలలో ఇంటర్వ్యూలను నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ బీసీ, ఈ బీసీ, కమ్మ, రెడ్డి, ఆర్యవైశ్య, బ్రాహ్మణ, కాపు, మేదర, కుమ్మర, కార్పొరేషన్ ద్వారా స్వయం ఉపాధి సబ్సిడీ రుణాలకు దరఖాస్తు చేసుకున్న వారందరూ కూడా తప్పక హాజరు కావాలని తెలిపారు. వార్డు నెంబర్ 1 నుండి 20వ వార్డు వరకు దరఖాస్తుదారులు ఉదయం 10 గంటలకు, వాడు 21 నుండి 45 వ వార్డు వరకు దరఖాస్తుదారులు మధ్యాహ్నం మూడు గంటలకు హాజరు కావాలని తెలిపారు. అదేవిధంగా దరఖాస్తుదారులు ఆధార్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రం, రేషన్ కార్డు, జన్మదిన ధ్రువీకరణ పత్రం, పాస్పోర్ట్ సైజ్ ఫోటో, బ్యాంకు అకౌంట్ పుస్తకం, ఒరి జినల్ డాక్యుమెంట్స్ తీసుకొని హాజరు కావాలని తెలిపారు. మెడికల్ షాపులకు దర ఖాస్తు చేసుకున్న వారు బీఫార్మసీ డి ఫార్మసీ సర్టిఫికెట్లు తీసుకొని రావలెనని తెలిపారు.

# కెనరా బ్యాంకు అందిస్తున్న పథకాలపై ఇంటింటా ప్రచారం

**ధర్మవరం స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 19:**



కెనరా బ్యాంక్ అందిస్తున్న పథకాలపై బ్యాంకు సిబ్బంది ఇంటింటా ప్రచారంను కొనసాగించారు. ఇందులో భాగంగానే ఖాతాదారులకు వివిధ వర్గాల ఆర్థిక అభివృద్ధికి కెనరా బ్యాంక్ అందిస్తున్న సేవలు పథకాలు గురించి బుధవారం ధర్మవరం పట్టణంలోని ఇంటింటా ప్రత్యేక ప్రచార కార్యక్రమాన్ని ఆర్ ఎం మురళీమోహన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మురళీమోహన్ మాట్లాడుతూ సమాజంలోనే అన్ని వర్గాల సంక్షేమ ఆరోగ్య అభివృద్ధి కెనరా బ్యాంకు పలు సేవలందిస్తుందని వ్యవసాయ, వాణిజ్య, కుటీర పరిశ్రమలకు, చేతి వృత్తుల వారికి మహిళా ఆర్థిక అభివృద్ధి పలు పథకాల అమలు చేస్తున్నామని తెలిపారు. ఖాతాదారులకు అవసరమైతే మరిన్ని సేవలు అందించడానికి అవగాహనను ఈ ఇంటింటా ప్రచారం కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. ప్రత్యేకించి మహిళా ఆరోగ్యం పరిరక్షణలో భాగంగా కెనరా బ్యాంకు ఎంజెల్ నూతన పథకం ద్వారా మహిళా క్యాన్సర్ కేర్ ట్రీట్మెంట్ కొరకు 10 లక్షలు రూపాయలు వరకు ఆర్థిక సహాయం అందించి, పథకాన్ని చేపట్టడం జరిగిందని తెలిపారు. మహిళా ఖాతాల్లో మూడు నెలల కాలపరిమితి వరకు 5000 రూపాయలు నగదు నిలువ చేసి,మూడు లక్షల వరకు వైద్య సహాయం అందించడం జరుగుతుందని, 30 వేలను ఉంచిన ఐదు లక్షల వరకు, లక్ష రూపాయలు ఉంచిన పది లక్షల రూపాయల వరకు ఉచిత క్యాన్సర్ ట్రీట్మెంట్ కొరకు సహాయం అందిస్తున్నారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక బ్యాంకు మేనేజర్ కార్తికేయన్, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

# అభివృద్ధి చేస్తున్న ఈ ప్రభుత్వానికి మేధావుల మద్దతు కావాలి

- ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో పరిటాల శ్రీరామ్ విజ్ఞప్తి
- గుంటూరు ప్రాంతంలో విస్తృతంగా ఎన్నికల ప్రచారం
- ఉద్యోగులు, అధ్యాపకులు, విద్యావంతులను కలిసిన శ్రీరామ్
- గత ప్రభుత్వంలో వేతనాలు అందని విషయాన్ని గుర్తు చేసిన శ్రీరామ్

**ధర్మవరం స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 19:**



రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు నడిపిస్తున్న ఈ ప్రభుత్వానికి మేధావుల సహకారం కూడా కావాలని ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ విజ్ఞప్తి చేశారు. గుంటూరు – కృష్ణా జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ఆయన గుంటూరు ప్రాంతంలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఎన్డీఏ తరపున ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ తరుపున ప్రచారం చేశారు. గుంటూరు నగరంలో సంగడిగుంట విద్యుత్ శాఖ ఎస్.ఈ కార్యాలయం, నల్లచెరువు విద్యుత్ శాఖ ఈ.ఈ.డివిజన్ కార్యాలయంలో, మహావీర్ విద్యాసంస్థలు, బ్రాడీపేటలోని బాలకుటీర్ విద్యాలయంలో ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్, స్థానిక ఎమ్మెల్యేలు నజీర్ అహమ్మద్, గల్లా మాధవి తదితర నాయకులతో కలసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సాయంత్రం తెనాలిలో ఎమ్మెల్సీ అభ్యర్థితోపాటు స్థానిక ఎమ్మెల్యే, మంత్రి నాదెండ్ల మనోహర్ తో కలిసి ఒ?క ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో సమావేశం నిర్వహించారు. టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులతో పాటు పట్టభద్రులు, ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా ఉద్యోగులు, పట్టభద్రు లు, యువత భవిష్యత్తును దృ ష్టిలో ఉంచుకొని ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేయాలన్నా రు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథ ంలో నడిపించేందుకు ఎన్డీయే ప్రభుత్వం చేస్తున్న కృషిని గుర్తించి, అలాంటి నాయకత్వానికి మద్దతుగా నిలవాల న్నారు. ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ ఉన్నత విద్యావంతునిగా మనకు సపరిచితుడని, ఆయన ప్రజా సేవలో, నిజాయతీగా నమ్మిన సిద్ధాంతం కోసం పని చేసే వ్యక్తి అని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండి, ఎలాంటి అవినీతి మచ్చ లేని నాయకుడన్నారు. విద్యా సంస్థల ద్వారా యువతకు నాణ్యమైన విద్యను అందించడంతో పాటు, వ్యాపార సంస్థల అధినేతగా ఎంతోమంది యువతకు ఉపాధి కల్పించిన రాజకీయవేత్త అన్నారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్ల సమస్యల సాధనలో నిత్యం తోడుగా ఉండే నాయకుడన్నారు. అంతే కాకుండా గత అసెంబ్లీ ఎన్నికల్లో పొత్తులో భాగంగా తెనాలిలో నాదెండ్ల మనోహర్ కు టికెట్ ఇస్తే ఎంతో కష్టపడి గెలిపించారన్నారు. అలాంటి వ్యక్తిని చట్టసభలకు పంపేందుకు మళ్లీ అవకాశం వచ్చిందన్నారు. గత వైసీపీ ప్రభుత్వం హయాంలో ఉద్యోగుల వేతనాలు, వారికి అందాల్సిన బెనిఫిట్స్ సరిగా అందక ఎన్నో ఇబ్బందులు పడ్డారన్నారు. కూటమి వచ్చాకే ఉద్యోగులకు ఒకటవ తేది వేతనాలు అందుతున్నాయని ఉద్యోగులు స్వేచ్ఛగా పని చేస్తున్నారన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో మీ సహకారం ప్రభుత్వానికి మరింత అవసరమని రాజేంద్ర ప్రసాద్ కు ఓటు వేసి ఈ ప్రభుత్వానికి మీ మద్దతు తెలిపాలని శ్రీరామ్ విజ్ఞప్తి చేశారు.

# పేదవాళ్ల సొంతింటి కల నెరవేర్చిన ఎం.ఎస్.రాజు

## మరుగుదొడ్డిలో ఉండే కుటుంబానికి రూ.6లక్షలతో ఇల్లు కట్టించిన ఎమ్మెల్యే

**మడకశిర స్వర్ణ సాగరం ఫిబ్రవరి 19**



స్వయంగా గృహప్రవేశం చేసి పేద కుటుంబానికి ఇల్లు అందజేత మడకశిర నియోజకవర్గ చరిత్రలో మైలురాయిలా నిలిచిన ఎమ్మెల్యే సాయం హెచ్.ఆర్.పాళ్యం పేదవాళ్ళు, ఏడేళ్లుగా మరుగుదొడ్డిలో నివసిస్తున్న రెక్కాడితే డొక్కాడని కడుపేద కుటుంబం సొంతింటి కలను మడకశిర శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యులు ఎం.ఎస్.రాజు నిజం చేశారు. తన సొంత డబ్బులు రూ.6లక్షలు ఖర్చు చేసి పేదవాళ్లకు, వాళ్ల ఊహకు అందని విధంగా అందమైన ఇంటిని కేవలం 5నెలల్లో కట్టించి ఈరోజు ఆఇంటిలో పాలు పొంగించి, గృహప్రవేశం చేసి, పేదవారికి ఆ ఇంటిని అందజేశారు. ఈ ఘటన మడకశిర నియోజకవర్గం, మడకశిర మండలం, హెచ్.ఆర్.పాళ్యం గ్రామంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే. ఏడేళ్లుగా మరుగుదొడ్డిలో నివాసం మడకశిర నియోజకవర్గం, మడకశిర మండలం, గ్రామీణ ప్రాంతాల్లోని హెచ్.ఆర్.పాళ్యం ఓ మారుమూల గ్రామం. కేవలం 100 నుండి 150 ఇళ్లు ఉండే ఈ కుగ్రామంలో నరసింహప్ప, తన భార్య లక్ష్మీదేవి, వీళ్లకు పుట్టిన ఇద్దరు పసిబిడ్డలు త్రిలోక్(9సం.లు), పూర్వీక(4సం.లు) నివసిస్తున్నారు. సాధారణంగా గ్రామంలో నివసిస్తున్నారు అంటే ఇంట్లో అనుకోవచ్చు...కానీ వీళ్లు నివాసం ఉండేది ఓ చిన్న మరుగుదొడ్డిలో...వినడానికి కొంచెం ఆశ్చర్యంగా ఉన్నా...ఇది నమ్మలేని కఠిక వాస్తవం. పేదవాడికి ఇచ్చిన మాటతప్పి, మడమ తిప్పిన గత వైసీపీ ఎమ్మెల్యే తిప్పేస్వామి. నరసింహప్ప ప్రభుత్వ భూమిలో తన స్తోమతకు తగిన విధంగా మట్టిగోడలతో ఓ ఇల్లు నిర్మించుకున్నాడు. ఈ భూమికి పట్టా లేదు. రెక్కాడితే కాని డొక్కాడని కుటుంబం వీరిది. 7 ఏళ్ల క్రితం వీళ్లు ఉండే ఇల్లు వర్షాలకు కూలిపోయింది. ఆ సమయంలో తమకు సంబంధించిన మరుగుదొడ్డే వాళ్లకు నివాసయోగ్యమైంది. భార్య, బిడ్డలతో మరుగుదొడ్డిలోనే తలదాచుకుని జీవనం కొనసాగించారు. 2019–24 మధ్య మడకశిరలో వైసీపీ ఎమ్మెల్యేగా తిప్పేస్వామి గడపగడపకు కార్యక్రమం నిర్వహించిన సమయంలో నరసింహప్ప కుటుంబ దీనస్థితిని చూసి, అప్పటికప్పుడు అధికారులను పిలిచి హడావుడి చేశాడు. ఇల్లు కట్టించి ఇవ్వాలని గాంభీర్యంగా ఆదేశాలు ఇచ్చారు. కానీ ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదు. వార్తా కథనాలకు స్పందించిన ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు 2024 ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వివిధ పత్రికలు, వార్తా ఛానళ్లు నరసింహప్ప కుటుంబ స్థితిని గమనించి, వారి దీనగాధను పత్రికలో ప్రచురించారు. వీటిని చూసిన మడకశిర నియోజకవర్గ ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు చలించిపోయారు. హుటాహుటిన నరసింహప్ప కుటుంబం వద్దకు వెళ్లారు. వాళ్ల పరిస్థితులు అన్నీ చూసి గుండె తరుక్కుపోయింది. తక్షణమే రూ.20వేలు ఆర్థికసాయం అందించారు. ఏదైనా బాడుగ ఇంటిలో ఉండాలని, దానికి ప్రతినెల బాడుగ తానే కడతానని హామీ ఇచ్చారు. నరసింహప్ప కుటుంబ పరిస్థితిని అక్కడికక్కడే జిల్లా కలెక్టర్ చేతన్ కు ఫోన్ చేసి వివరించగా...అధికార యంత్రాంగం తక్షణమే స్పందించి నరసింహప్పకు పట్టా భూమిని కేటాయించారు. ఆ మరుసటి రోజునే ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు తన సొంత డబ్బులతో నరసింహప్ప కుటుంబానికి సొంత ఇల్లు నిర్మించడానికి భూమి పూజ చేశారు. కేవలం 5 నెలల్లోనే ఇంటి పనులను శరవేగంగా జరిగాయి, నేడు ఆ ఇల్లు పూర్తయ్యింది. ఇంటి నిర్మాణానికి రూ.6లక్షలు ఖర్చు అయ్యింది. మాకు ఎమ్మెల్యే తన సొంత డబ్బులతో ఇల్లు కట్టించారు. మరుగుదొడ్డిలోనే మా బతుకులు మగ్గిపోతాయి అనుకున్నాను...కానీ ఇలా ఎమ్మెల్యే వస్తారని, మాకు సొంత డబ్బులతో ఇల్లు కట్టిస్తారని మేము కలలో కూడా అనుకోలేదు. జన్మజన్మలకు ఎం.ఎస్.రాజు కి మేము మా బిడ్డలు రుణపడి ఉంటాం. ఎం.ఎస్.రాజు చేసిన సాయాన్ని మా ప్రాణం పోయేవరకు మరచిపోలేము. నరసింహాప్ప కుటుంబం సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుండుమల తిప్పేస్వామి, రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ, జనరల్ సెక్రెటరీ రంగే గౌడ్, క్లస్టర్ ఇంచార్జ్ నాగరాజు , కౌన్సిలర్ బలరాం ,భాస్కర్ రెడ్డి, మంజునాథ్, గిరి, నరసేగౌడ్, జైపాల్, రామచంద్ర, లోకేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఆక్రమణదారులపై భూ కబ్జా కేసు నమోదు చేయాలి

**సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పి సి కేశవరావు**

**కనిగిరి స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 19.**




కనిగిరి మున్సిపాలిటీ పరిధిలో మండల పరిధిలో చెరువులు, చెరువు వాగులు, ప్రభుత్వ భూములను ఆక్రమిస్తున్న ఆక్రమణదారులపై భూకబ్జా కేసు నమోదు చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పిసికేశవరావు డిమాండ్ చేశారు. బుధ వారం కనిగిరి పట్టణంలోని సుందరయ్య భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలోని చెక్ పోస్ట్ వద్ద 493 బైబ వాగు ఆక్రమించి పిల్లర్లు వేశారన్నారు. కొత్తూరు పరిధిలోని వాగు వద్ద 538, 540 సర్వే నెంబర్లలో బేస్ మట్టం వేశారని, తుమ్ముకుంట పరిధిలో 96 97, 98 సర్వే నెబర్లలో వాగును ఆక్రమించారని తెలిపారు. వెన్నెల అపార్ట్మెంట్ వెనక చెక్ డాం కు అడ్డంగా మరియు వాగును ఆక్రమించి కట్టడాలు కడుతున్నారని తెలిపారు. శంకవరం

# మానవసేవే మాధవసేవ

## చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్



**కనిగిరి స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 19:**

స్వచ్ఛంద సంస్థ ల సేవలు మరువలేనివి అని కనిగిరి పురపాలక సంఘం చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ అన్నారు.బుధవారం మదర్ సేవా సమితి సభ్యులు పాతకోట రవిశంకర్ సతీమణి క్రీ.శే.రాజేశ్వరి జయంతి సందర్భంగా పాతకోట రవి శంకర్ ఆర్థిక సహాయంతో మదర్ సేవా సమితి ఆధ్వర్యంలో కనిగిరి ప్రభుత్వ వైద్య విధాన పరిషత్ వైద్యశాల నందు ఉచిత భోజన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది. కనిగిరి ప్రభుత్వ వైద్యశాల నందు వివిధ ధ్రువీకరణ పత్రాలు పరిశీలన కొరకు సదరం క్యాంపుకు విచ్చేసిన లబ్ధిదారులకు వారి సహచరులకు, వివిధ వైద్య పరీక్షలకు విచ్చేసినటువంటి రోగులకు మరియు ప్రజలకు భోజనం పంపిణి చేశారు. ఈ భోజన కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ ప్రారంభించ్చారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందులు కలిగి ఉండడమే కాక వేసవికాలంలో హెూటల్ కి వెళ్లి భోజనం చేయలేని రోగులకు, వృద్ధులకు, నిరుపేద ప్రజలకు మదర్ సేవ సమితి వారు భోజన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం చాలా సంతోషదాయకరణ విషయమని, సేవా కార్యక్రమాన్ని ప్రభుత్వ వైద్యశాల (సదరం క్యాంపుకు) కు విచ్చేసిన ప్రజలు సద్వినియోగం చేసుకోవడం పట్ల కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ షేక్ మదర్ సేవా సమితి సభ్యులను అభినందించినారు. మానవసేవే మాధవసేవ అని భావించి తోటివారికి సేవ చేస్తున్న సేవా మూర్తులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సదరం క్యాంపు డాక్టర్ ఆంజనేయులు, డాక్టర్ చంద్రేష్, ప్రకాశం జిల్లా ఎ.ఐ.టి.యు.సి కార్యదర్శి సయ్యద్ యాసిన్, టెలికం అడ్వైజర్ సభ్యులు షేక్ పీర్ల మస్తాన్ న్యాయవాదులు ఎం. బి.మోజెస్, షేక్. సుమైర్, మున్సిపాలిటీ కో ఆప్షన్ సభ్యులు గూడూరి అబ్రహమ్ లింకన్.ఏ .బి. సూపర్ స్పెషాలిటీ క్లినిక్ నిర్వాహకులు షేక్ నాయబ్ రసూల్, ఆర్ .పి..ఎం .డాక్టర్ డి.చెంచులు, చేరుకూరి వెంకట నారాయణ (ఎల్ .ఐ. సి ), టి.డి.పి .నాయకులు గట్ల నారాయణ రెడ్డి ఆర్యవైశ్య నాయకులు నాదెళ్ల నరసింహారావు మాజీ ఏ.ఎం.సీ డైరెక్టర్ బొట్టు శీను, టిడిపి నాయకులు నారపు శెట్టి నరసయ్య,మదర్ సేవ సమితి అధ్యక్ష కార్యదర్శులు ఎస్.ఎన్.రసూల్ పసుపులేటి అరుణోధర్, గుడ్ హెల్ప్ రమేష్ బాబు షేక్ ఖాదర్ బాషా, అబ్దుల్ సమద్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ పేదలకు 3 సెంట్లు పట్టణ పేదలకు 2 సెంట్లు స్థలాలు ఇవ్వాలి

**సిపిఐ నియోజ వర్గ కార్యదర్శి ముసుగు మధు**

**ధర్మవరం స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 19:**

బత్తలపల్లి మండలం నందు సిపిఐ జంగం మఠం కాలనీలో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశాన్ని ముఖ్య అతిధులు సిపిఐ నియోజక వర్గ మధు రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కమతం కాటమయ్య, దళితుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు రామకృష్ణ పాల్గొన్నారు. సమావేశానికి బత్తలపల్లి మండల కార్యదర్శి వెంకటేష్ అధ్యక్షత వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ నియోజక వర్గ కార్యదర్శి ముసుగు మధు మాట్లాడుతూ గ్రామాలలో చాలామంది పేదలు స్థలాలు లేక ఇంటి నిర్మాణినికి లబ్ధిదారుల దగ్గర నగదులేక ప్రభుత్వము ఇచ్చేనగదు మెత్తము సరిపోక, అనేక ఇబ్బందులు ఎదుర్కోంటున్నారు. ప్రభుత్వ యంత్రాంగం క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి లబ్ధిదారులకు గ్రామాలలో మూడు సెంట్లు పట్టణాలలో రెండు సెంట్లు ప్రకారం కాపురాలకు అనుగుణంగా ఉండే స్థలాలను ఎంపిక చేసి ప్రభుత్వ స్థలాలు కానీ ప్రైవేటు స్థలాలు కానీ గుర్తించి వారికి స్థలాలు ఇచ్చి



ప్రభుత్వమే గృహ నిర్మాణానికి 5 లక్షలురూపాయలు కంకర,

సిమెంట్ ఇనుము వస్తువులను ఉచితంగా అందించాలని డిమాండ్ చేయడ జరిగింది. చాలామంది పేదలు ఇరుకు గదులలో కాపురాలు చేసుకుంటూ చాలా ఇబ్బంది ఎదుర్కొంటున్నారు. కావున ప్రభుత్వం క్షేత్రస్థాయిలో సచివాలయ సిబ్బందితో ఇంటింటికి పోయి ఇల్లు స్థలము ఇల్లు లేని నిరుపేదలను గుర్తించి వారిని ఆన్లైన్లో నమోదు చేసి పేదలకు తక్షణమే ఇంటి స్థలాలు పక్కా గృహాలు తక్షణమే మంజూరు. చేసి వారికి న్యాయం చేయాలని సీపీఐ పార్టీ చేసే పోరాటాలకు ఎల్లవేళ మా మద్దతు ఉంటుందని చెప్పి తెలియజేయడం జరిగినది. పేదలను అన్ని విధాలుగా ఆదుకోవాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ద్వారా డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు రైతు సంఘం మండలం అధ్యక్షులు సత్తెప్ప, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు, నాగభూషణ, సన్న పెద్దన్న, సత్యమయ్య కత్తి నారాయణస్వామి, గంగాధర్, సీనా, కేశవరెడ్డి, ఓబులేసు మహిళా సమైక్య అధ్యక్ష కార్యద ర్శులు సాలమ్మ, నారాయణమ్మ తదితరులు పాల్గొన్నారు.

# దళిత మహిళ ఉద్యోగి పై దుర్భసులాడిన టిడిపి నియోజకవర్గ రైతు సంఘం అధ్యక్షుడు ఇంద్రగోపాల్ రెడ్డి

## తాసిల్దార్ ఆఫీస్ లో విచారణ చేపట్టిన స్థానిక ఎస్సై

**కనిగిరి స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 19.**

వెలిగండ్ల మండలం తాసిల్దారుకార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న ఎస్సీ మాదిగ కులానికి చెందిన మాసిపోగు రాధ అనే మహిళ ఉద్యోగిని నిన్న తాసిల్దార్ కార్యాలయంలో సాక్షాత్తు ఎమ్మార్వో ఎదుట టిడిపి నియోజకవర్గ రైతు సంఘం అధ్యక్షులు కేలం ఇంద్ర భూపాల్ రెడ్డి గెట్టిగా అరిసి ఆమెను భయాందోళనకు గురి చేయటం సబాబు కాదని నిన్న ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో స్థానిక పోలీస్ స్టేషన్లో రిపోర్ట్ ఇవ్వడం జరిగినది. బుధవారం విచారణ చేపట్టడం జరిగినది స్థానిక ఉద్యోగులను కనిగిరి నియోజకవర్గ ఎంఆర్పిఎస్ కో ఇన్చార్జ్ జేపీ రాజ్ మాదిగ ఏమి జరిగినదని అడుగగా స్థానిక తాసిల్దారు గట్టిగా అరవటం మటుకు జరిగినది వలగరుగా ఏమీ మాట్లాడలేదు, అని దాటవేయటం, ఇది ఎక్కడికి సబాబు సాటి ఉద్యోగినీ గట్టిగా బెదిరించిన కానీ తప్పే కదా? తోటి ఉద్యోగులను అడుగగా రూము లోపల గట్టిగా అరుపులు వినపడటంతో అందరం పోయాము అక్కడ గొడవలు జరుగుతున్నాయి. ఇరువురికి నచ్చుజెప్పి గొడవ వద్దు అని సద్దు మునిగేలాగా చేశామని చెప్తున్నారు. కానీ ఏమని తిట్టినారు అని చెప్పకపోవడం తోటి ఉద్యోగాలు రాజకీయ ఒత్తిడికి తగ్గినట్టే, అని ఏది ఏమైనా బెదిరించటం అనేది సభాబు కాదని వారికి చట్టపరమైన చర్యలు చేపట్టాలని, లేకుంటే మందకృష్ణ మాదిగ దృష్టికి తీసుకుపోతామని వారన్నారు. ఈ ఉమ్మడి కూటమి ప్రభుత్వంలో ఎమ్మార్పీఎస్ కూడా ఒక భాగమేనని కూటమి రాజకీయ పార్టీలు శ్రమ పడ్డ అంత ఎంఆర్పిఎస్ కూడా గెలుపు కోసం శ్రమ పడిందని సాక్షాత్తు మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిండు సభలో కూడా ఈ మాటను అన్నారని అంతమాత్రాన ఎస్సీ మాదిగ ఉద్యోగిపై బెదిరింపు చర్యలు తగదని వారన్నారు.

# ఇంటర్మీడియట్ మరియు పదవ తరగతి పబ్లిక్ పరీక్షలను పకడ్బందీగానిర్వహించండి : జిల్లా కలెక్టర్

**చిత్తూరు,స్వర్ణసాగరం,ఫిబ్రవరి19**

మార్చి 1 నుండి 20 వ తేదీ వరకు జరిగే ఇంటర్మీడియట్ పబ్లిక్ థియరీ మొదటి మరియు ద్వితీయ సంవత్సరం పరీక్షలు, మార్చి 17 నుండి ఏప్రిల్ 1 వ తేదీ వరకు జరిగే పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు ను పగడ్బందీగా నిర్వహించే%శ% దుకు అవసరమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుదవారం సాయంత్రం జిల్లా సచివాలయపు సమావేశపు మందిరం నందు ఇంటర్మీడియట్ పబ్లిక్ థియరీ మరియు పదవ తరగతి పబ్లిక్ పరీక్షల నిర్వహణపై సంబందిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇంటర్మీడియట్ పబ్లిక్ థియరీ పరీక్షలకు సంబందించి(మొదటి మరియు ద్వితీయ సంవత్సరాలకు) మార్చి 1 వ తేదీ నుండి 20 వరకు పరీక్షల నిర్వహణ జరుగుతుందని తెలిపారు. మొత్తం 30,652 మంది పరీక్షకు హాజరు కానున్నట్లు ఇందులో మొదటి సంవత్సరానికి సంబందించి 15,482 మంది (జనరల్% ఒకేషనల్), ద్వితీయ సంవత్సరానికి సంబందించి 15,170 మంది (జనరల్% ఒకేషనల్) విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు, ఇందుకు గానూ జిల్లా వ్యాప్తంగా 50 పరిక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు మార్చి 17 వ తేదీ నుండి ఏప్రి ల్ 01 వరకు ఉ. 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.45 గం. ల వరకు జిల్లా వ్యాప్తంగా 118 కేంద్రాలలో రెగ్యులర్ విద్యా ర్థులు 20,954 మంది, ప్రైవేట్ విద్యార్థులు 294 మంది కాగా మొత్తం 21,248 మంది విద్యార్థులు హాజరు కానున్నట్లు తెలిపారు. పదవ తరగతి పరీక్షల నిర్వహణలో భాగంగా ప్రభుత్వ, ప్రైవేటు ఉపాద్యా యులు చీటింగ్ కు పాల్పడిన ఎక్సా మినేషన్ ఆక్ట్ కింద చర్య లు తప్పవని హెచ్చరిం చారు. ఈ ఇంటర్మీడి యట్ మరియు పదవ తరగతి పబ్లిక్ పరీక్షల నిర్వహణకు సంబందించి జిల్లా లో స్ట్రాంగ్ రూముల వద్ద, పరీ క్షల కేంద్రాల వద్ద పతిష్ట బందోబస్తు, 144 సెక్షన్ అమలు చేయాలని ఆదేశించారు. పరీక్షా కేంద్రాలలో ఫస్ట్ ఏయిడ్ కిట్లు, ఒ ఆర్ ఎస్ ఎస్ ప్యాకెట్లు, వైద్య సిబ్బంది అందు బాటు లో ఉంచుకోవాలన్నారు. పరీక్షా కేంద్రాలలో విద్యా ర్థులకు అవసరమైన మౌలిక సదుపాయాల్లో భాగంగా తగినంత లైటి ంగ్, మంచినీరు అందించడం. నీటి వసతితో కూడిన మరు గుదొడ్ల సౌకర్యం ఉండాలన్నారు. పరీక్షల కేంద్రాల వద్ద విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం లేకుండా చేయాలన్నారు. దూర ప్రాంత విద్యార్థులు పరీక్షలకు సకాలంలో చేరుకొనేలా బస్సులు నడిపేలా ఆర్ టి సి అధికారులు చర్యలు చేపటా ్టలని పరీక్షా కేంద్రాలలో నిరంతర విద్యుత్ సరఫరా ఉండా లని, పారిశుద్ధ్య పనులను మెరుగ్గా చేపట్టాలని, ప్రశ్నా పత్రా లు, జవాబు పత్రాల తరలింపుకు సంబందించి పతిష్ట బందో బస్తు, ఫ్లయింగ్ స్క్వాడ్ విధి విధానాల మేరకు సంబందిత అధికారులు చర్యలు చేపట్టా లన్నారు. ఈ పరీక్షలను విజయవంతంగా నిర్వహిం చడానికి భాగస్వామయులైన విద్య, రెవెన్యూ, ఎలక్ట్రిసిటీ, పోస్టల్, రవాణా, వైద్య, ట్రెజరీ సంబందిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు.ఈ సమా వేశంలో డి ఆర్ ఒ మోహన్ కుమార్, ఇంటర్మీ డియట్ డి ఐ ఒ సయ్యద్ మౌలా, డి ఈ ఒ వరలక్ష్మి, డి ఎం అండ్ హె చ్ ఒ సుధారాణి, మరియు సంబందిత అధికారులు పాల్గొన్నారు.



# న్యాయాధికారి డాక్టర్ యడవల్లి లక్ష్మణరావు కలసిన ప్రముఖులు

**కనిగిరి స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 19:**



హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ (ఆర్జీ) గా పనిచేస్తూ ఇటీవల కాలంలో హైకోర్టు న్యాయ మూర్తిగా నియమితులైన తర్వాత మొదట సారిగా బుధవారం కనిగిరి కి విచ్చేసిన హైకోర్టు న్యాయమూర్తి డాక్టర్ యడవల్లి లక్ష్మణరావు ను కనిగిరి మున్సిపాలిటీ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, కమిషనర్ దానియేలు జోసఫ్ మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ న్యాయమూర్తి యడవల్లి లక్ష్మణరావుది ఉమ్మడి ప్రకాశం జిల్లా కనిగిరి స్వస్థలం అని ప్రాథమిక విద్య ప్రకాశం జిల్లాలో సాగిందని నెల్లూరు వీఆర్ న్యాయ కళాశాలలో న్యాయశాస్త్రం అభ్యసించి క్రిమినల్ లా, కంపెనీ లాలో బంగారు పతకాలు సాధించారని అన్నారు. 2000 సంవత్సరంలో న్యాయవాదిగా పేరు ఎన్‌రోల్ చేసుకున్నారని అన్నారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాతో పాటు నెల్లూరు, కావలిలో న్యాయవాదిగా ప్రాక్టీసు చేశారని 2014లో జిల్లా జడ్జిగా ఎంపికై ప్రస్తుతం హైకోర్టు న్యాయమూర్తి గా నియమితులైన సందర్భంగా కనిగిరి ప్రాంత ప్రజల తరఫున శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని పదోన్నతుల పొంది కనిగిరి ప్రాంత కీర్తి ప్రతిష్టలు చాటలని అన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మడకశిర నియోజకవర్గం వైఎస్ఆర్సిపి సమన్వయకర్త ఎస్ ఎల్ ఈరలక్కప్ప





**గుడిబండ స్వర్ణ సాగరం ఫిబ్రవరి 19**

మండల కేంద్రమైన కురుబరపల్లి గ్రామానికి చెందిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు వీర నాగప్ప వారి కుమార్తె అమూల్య విరి వివాహం కర్ణాటక రాష్ట్రం పావగడ తాలూకా మరూరు జంగమరహళ్లి లో వీర నాగప్ప స్వామి దేవాలయం నందు జరిగినది. ఈ వివాహ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన మడకశిర నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ఎస్ ఎల్ ఈరలక్కప్ప. ఈ సందర్భంగా వివాహ కార్యక్రమానికి హాజరైన ఈరలక్కప్పకు వీరనాగప్ప కుటుంబం సభ్యులు శాలువాలతో సన్మానించి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. అనంతరం ఈరలక్కప్ప వైఎస్ఆర్సిపి నాయకులతో సమావేశమై పార్టీ స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. గ్రామస్థాయిలో అందరూ కలసికట్టుగా పార్టీని బలోపేతం చేయవలసిందిగా . పార్టీ నాయకులకు ఏ కష్టం వచ్చినా అండగా ఉంటానని అదేవిధంగా మన పార్టీ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి రాబోయే ఎన్నికలలో ముఖ్యమంత్రి అవ్వడం ఖాయమని ఎవరు అధైర్యపడకుండా ధైర్యంగా ఉండాలని పార్టీ నాయకులకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్, శంకరప్ప, సీనా నాయక్, గోపాలప్ప, రాజన్న, చంద్రప్ప, రంగనాథ్, మంజు, తదితర వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.

# ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్... ఆరోగ్య అవగాహన కార్యక్రమం.



**వరదయ్య పాలెం స్వర్ణ సాగరం ఫిబ్రవరి 19**

19.02.2025 న చిన్న పాండూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని కంచరపాలెం గ్రామంలో మోండలిజ్ బాల్ రక్షా భారత్ మరియు పిహెచ్సి సంయుక్త ఆధ్వర్యంలో ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ఆరోగ్య అవగాహన కార్యక్రమం గ్రామస్తుల సమక్షంలో జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డాక్టర్ పి లావణ్య గారు మాట్లాడుతూ ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన ఆవశ్యకతలు అనగా గర్భిణీ స్త్రీలు, బాలింతలు , కౌమార వయసు దాటిన వారు, వృద్ధులు మొదలైన వారు నిత్యజీవితంలో తీసుకోవలసిన ఆరోగ్య సంరక్షణలో అనగా అధిక రక్తపోటు, మధుమేహం, క్యాన్సర్ వంటి జబ్బుల గురించి తీసుకోవలసిన జాగ్రత్త గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పి లావణ్య, బాల రక్షా భారత్ ప్రాజెక్ట్ మేనేజర్ , డేనియల్, ఎం పి హెచ్ ఈ ఓ రవీంద్రుడు, సూపర్వైజర్ పవన్ కుమారి, ఏఎన్ఎం కామేశ్వరి, ఎం ఎల్ హెచ్ పి బేబీ, బాలాజీ శేఖర్, బాలాజీ,ఆశాలు మొదలైన వారు పాల్గొన్నారు.

# అమరాపురం జడ్పీటీసి వైసిపి పార్టీకి రాజీనామా, టిడిపిలో చేరిక.



**అమరాపురం స్వర్ణ సాగరం ఫిబ్రవరి 19**

మడకశిర అర్ అండ్ బి విశ్రాంత భవనం నందు మడకశిర ఎమ్మెల్యే టిటిడి పాలకమండలి సభ్యులు ఎంఎస్ రాజు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మడకశిర తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో అమరాపురం వైసిపి జడ్పీటీసి స్వారక్క నరసింహామూర్తి వీరితో పాటు 30 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరడం జరిగింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వంలో ఆంధ్రరాష్ట్రాన్ని అభివృద్ధి మార్గంలో నడిపిస్తున్న విధానాన్ని చూసి వారి అడుగుజాడల్లో మడకశిర నియోజకవర్గం ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి గత వైసిపి ప్రభుత్వం మాదిరి కాకుండా ఎన్నడూ లేని విధంగా నియోజకవర్గాన్ని అభివృద్ధిలో పరుగులు పెట్టిస్తున్నారు. మడకశిర నియోజకవర్గంలో వైఎస్ఆర్సిపి పార్టీలో నాయకత్వం లేదని గత ఐదు సంవత్సరాలలో నమ్ముకున్న ప్రజలకు న్యాయం చేయలేకపోయామని. 8 నెలలో నియోజకవర్గంలో అన్ని రంగాలలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు మొదలు పెట్టడంతో వారి నాయకత్వంలో పనిచేయాలని భావించి టిడిపిలో చేరడం జరిగిందని పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని జెడ్పిటిసి సభ్యులు స్వారక్క నరసింహామూర్తి మీడియా ముఖంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి మండల కన్వీనర్ గణేష్, మడకశిర ఎస్సీ సెల్ అధ్యక్షుడు జై కుమార్, మాజీ ఎంపీపీలు కృష్ణమూర్తి, రామిరెడ్డి, చంద్రప్ప, మైనార్టీ నాయకులు దాదు, ప్రసాద్, నాగరాజు, మాజీ సర్పంచ్ పాండు, పరమేశ్వరప్ప, మంజు తారక్, శివకుమార్, నాయకులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు కంటి అద్దాలు పంపిణీ



## డిప్యూటీ డి ఎం హెచ్ వో సెల్వియా సాల్మన్

**ధర్మవరం స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 19:**

ప్రభుత్వ, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ కళాశాలలో విద్యార్థులకు కంటి వైద్య చికిత్సలు జరుగుతున్నాయని, తదుపరి ఉచితంగా కంటి అద్దాలు కూడా పంపిణీ చేస్తున్నామని, ఇందులో భాగంగానే మండల పరిధిలోని దర్శనమల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో 21 మంది బాలికలకు ఉచితంగా కంటి అర్ధాలను పంపిణీ చేయడం జరిగిందని డిప్యూటీ డిఎంహెచ్వో సెల్వియా సల్మాన్ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి పుష్పలత, ఆప్తాల మీకు ఆఫీసర్ ఉరుకుందప్ప ఆధ్వర్యంలో కంటి అద్దాలను పంపిణీ చేయడం నిజంగా శుభదాయకమని తెలిపారు. ధర్మవరం మండలంలోని అన్ని పాఠశాలలోని విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించామని అందులో ఎవరికైతే అద్దాలు అవసరము అవుతాయో వారిని మాత్రమే ఎంపిక చేసి నివేదికను ఉన్నతాధికారులకు తెలపడం జరిగిందన్నారు. అందులో భాగంగానే ఈరోజు కంటి అద్దాలు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. తదుపరి కంటి పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి విద్యార్థినీలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం శివమ్మ ఎంఎల్ హెచ్ పి - అనిత ప్రిన్సిపాల్ చంద్రకళ పాల్గొన్నారు.

# ప్రకృతి సేద్యానికి అమెరికా సంస్థల సహకారం

## దావోస్‌లో జరిగిన చర్చల్లో భాగంగా ఎపికి వచ్చిన పెగాసస్ క్యాపిటల్ అడ్వైజర్స్, ప్రొడ్యూసర్స్ ట్రస్ట్ సంస్థల ప్రతినిధులు

## ప్రకృతి వ్యవసాయంపై రైతు సాధికార సంస్థతో కలిసి పనిచేసేందుకు త్వరలో ఒప్పందం

## సాగు, ఉత్పత్తి, సాకేంతికత, మార్కెటింగ్ వంటి అంశాల్లో సాయం

**అమరావతి, 19 ఫిబ్రవరి 2025 :**

రాష్ట్ర ప్రభుత్వం ప్రకృతి వ్యవసాయాన్ని పెద్దఎత్తున ప్రమోట్ చేస్తోంది. రాష్ట్రంలో ప్రస్తుతం 5 లక్షల హెక్టార్లలో ప్రకృతి వ్యవసాయం సాగవుతోంది. 2028-29 నాటికి రాష్ట్రంలో 40 లక్షల మంది రైతులను ప్రకృతి వ్యవసాయం వైపు మళ్లించి..తద్వారా 50 లక్షల ఎకరాల్లో ప్రకృతి సేద్యం సాగయ్యేలా చూడాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ లక్ష్యాన్ని సాధించేందుకు ప్రభుత్వ ఆ దిశగా ప్రయత్నాలు చేస్తోంది. రైతు సాధికార సంస్థ ద్వారా ప్రకృతి సేద్యం వల్ల కలిగే లాభాలను రైతులకు వివరిస్తోంది. మరోవైపు ఈ రంగంలో ఉన్న అవకాశాలను విస్తృతంగా ప్రచారం చేస్తోంది. మరోవైపు రైతుకు అవసరమైన తోడ్పాటును అందించేందుకు వివిధ సంస్థలతో కలిసి పనిచేయనుంది. ఇందులో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇటీవల దావోస్ పర్యటనలో పలు సంస్థలకు రాష్ట్ర ప్రభుత్వ ఆలోచనలను వివరించారు. ప్రకృతి వ్యవసాయంలో ఎపితో కలిసి పనిచేసేందుకు రావాలని పలు సంస్థలను ఆహ్వానించారు. ఈ క్రమంలో నాడు చంద్రబాబుతో భేటీ అయిన పెగాసస్ క్యాపిటల్ అడ్వైజర్స్, ప్రొడ్యూసర్స్ ట్రస్ట్ సంస్థల ప్రతినిధులు ఎపికి వచ్చి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కలిశారు. పెగాసస్ క్యాపిటల్ అడ్వైజర్స్ ఛైర్మన్ క్రేయిగ్ కోగుట్, ఆపరేటింగ్ అడ్వైజర్ గినా మెగ్‌కార్తీ, ప్రొడ్యూసర్స్ ట్రస్ట్ సీఈవో కీత్ అగోడా ముఖ్యమంత్రితో సచివాలయంలో సమావేశం అయ్యారు. దావోస్ సమావేశానికి కంటిన్యూ మీటింగ్‌గా జరిగిన నేటి సమావేశంలో రానున్న రోజుల్లో కలిసి పనిచేసే అంశాలపై చర్చించారు. ప్రకృతి వ్యవసాయం, భిన్నమైన వాతావరణాన్ని తట్టుకోగల పంటలను అందించడం, రైతు నుండి వినియోగదారు వరకు ఎండ్-టు-ఎండ్ అనుసంధాన వ్యవస్థను రూపొందించడం, మార్కెట్ డెవలప్‌మెంట్, ఫైనాన్సింగ్, డేటా మేనేజ్‌మెంట్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఏర్పాటు చేయడంపై ఈ సంస్థలు సహాయపడనున్నాయి. పబ్లిక్, ప్రైవేట్ సంస్థల నుంచి ఆర్థిక సాయాన్ని అందిచేందుకు సహకారాన్నిస్తాయి. ప్రకృతి వ్యవసాయ పర్యావరణ వ్యవస్థ కోసం ఆంధ్రప్రదేశ్‌ను గ్లోబల్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌గా ప్రమోట్ చేస్తాయి. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ సంస్థ అయిన రైతు సాధికార సంస్థతో పెగాసస్ క్యాపిటల్ అడ్వజైర్స్, ప్రొడ్యూసర్స్ ట్రస్ట్ సంస్థలు ఎంవోయూ చేసుకోనున్నాయి. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రంలో అవకాశాలను, రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యాలను, ప్రస్తుత పరిస్థితులను ఆ సంస్థల ప్రతినిధులకు వివరించారు. ప్రజల ఆహార అలవాట్లు మారుతున్నాయని....ఆరోగ్యంపై శ్రద్ధపెరుగుతోందని అన్నారు. తాము తీసుకునే ఆహారంపై వారు అవగాహన కోరుకుంటున్నారని అన్నారు. రానున్న రోజుల్లో ఆహార ఉత్పత్తుల సర్టిఫికేషన్, ట్రేసబులిటీ అనేది కీలకం కానుందని అన్నారు.

# సంపాదకీయం

## ప్రమాదంలో ప్రజాస్వామ్యం?

జనతా పార్టీ విచ్ఛిన్నం తర్వాత 1980 ఎన్నికల్లో జనసంఘ్ మూలాలు ఉన్న వారు భారతీయ జనతా పార్టీ (బిజెపి)గా ఏర్పడి పోటీ చేసి కేవలం రెండు ఎంపి స్థానాలకు ఆ పార్టీ పరిమితమైంది. జనసంఘం మూలాలు, ఆర్ఎస్ఎస్ అండదండలు ఉండడం వలన భారత రాజకీయాలలో 2000 నాటికి బిజెపి అధికారం చేపట్టే స్థాయికి ఎదగగలిగినప్పటికీ వారు కేవలం హిందూ మత సెంటు మెంట్ మాత్రమే వాడుకున్నారు. ఇక గుజరాత్‌లో గోద్రా అల్లర్ల నుంచి బిజెపి కొత్తశకానికి నాంది పలికింది. హిందూ మతోన్మాదం రెచ్చగొట్టడం, పరమతంపై దాడులు చేయడం, పురిగొల్పడం వరకు ఆ పార్టీ ఆలోచనలు విస్తరించాయి. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పటికీ మారిన బిజెపి పరిస్థితి పట్ల చాలా ఉదాసీనంగా వ్యవహరించారు. బిజెపి మారిన దూకుడుకు నరేంద్ర మోడీ, అమిత్ షా ల నాయకత్వంలో బిజెపి ఓ విశాల ప్రయోగశాలగా మారింది. కాంగ్రెస్ యుపిఎ రెండు ప్రభుత్వాల కుంభకోణాలు ఎండగట్టడంలో భాగంగా అవినీతి వ్యతిరేక ఉద్యమం అన్నాహజారే నేతృత్వంలో మొదలైంది. ఈ నేపథ్యంలో అనూహ్యంగా బిజెపి రాజకీయ పట్టు నరేంద్ర మోడీ, అమిత్ షాల చేతికి చిక్కాయి. 2014 నుండి అధికారంలోకి వచ్చిన బిజెపి సరికొత్త ఆటకు తెరలేపింది. అధికారం స్థిరపరుచుకోవడం, ఉన్న అధికారంతో ప్రత్యర్థులను దెబ్బ తీయడం, పాలనలో సంఘ్‌పరివార భావశైలిని నిర్ణయాలుగా స్వీకరించడం మొదలైనప్పటికీ సుష్మా స్వరాజ్, మనోహర్ పాలేకర్, నితిన్ గడ్కరీ లాంటి మధ్యేవాద బిజెపి నేతలు కేబినెట్‌లో ఉండటం ఎన్‌డిఎ పక్షాల వలన మొదటిసారి ప్రభుత్వాన్ని చాలా బ్యాలెన్స్‌గా నడిపారు. అయితే భావజాల వ్యాప్తిలోనూ, సంఘ్‌పరివార్ ఆలోచనలను వ్యాప్తి చేయడంలో కీలక భూమికనే నిర్వర్తించారు. ఆ అయిదేళ్ళ కాలంలో జరిగిన రాజకీయ సంఘటనలన్నీ తమకు అనుకూలంగా మార్చుకోగలిగారు. ఇక 2019లో ప్రాంతీయ పార్టీల మధ్య సయోధ్య లేకపోవడం, కాంగ్రెస్ పార్టీలో నాయకత్వ ఏకీకరణ లేకపోవడం, ప్రతిపక్షాల బలహీనత మూలంగా అప్పటికే అధికారంలో ఉన్న బిజెపి తిరిగి అత్యంత మెజారిటీతో కేంద్రంలో సొంతంగా అదికారంలోకి వచ్చింది. దీనితో కేంద్రంలో మోడీ, అమిత్ షాల ఎత్తుగడలు సంఘ పరివార్ ఎజెండాను నేరుగా అమలు జరపడానికి కృషి చేశారు. ఎన్‌డిఎ పక్షాలను లెక్కచేయని స్థితిలో టిడిపి, శివసేన, నితీష్ లాంటివారు ఒక దశలో దూరం అయ్యారు కూడా? ఇక్కడ బిజెపికి కలిసివచ్చిన అంశం ఏమంటే దేశంలో అధికారంలో ఉన్న ప్రాంతీయ పార్టీలు సరైన సైద్ధాంతిక భూమికి లేక పోవడం, అధికారం కోసం అర్రులు చాచడం! కొందరు లొంగిపోయి వ్యవహారం చేస్తే, మరి కొందరినైతే తన అంగ, అర్థ, రాజకీయ బలాలతో రాష్ట్ర లను వినియోగించి రాష్ట్ర ప్రభుత్వాలను కూలగొట్టింది. కొన్ని పక్షాలను నిలువునా చీల్చి తమకు అనుకూలంగా మార్చుకుంది. ఇదే సమయంలో తమకున్న అధికార బలాన్ని, రాజకీయ చతురతతో, ఎత్తుగడలతో ఐటి, సిబిఐ, ఇడి ఎన్నికల కమిషన్ లాంటి రాజ్యాంగ సంస్థలను వాడుకుందనే ఆరోపణలు సైతం బిజెపి మూటగట్టుకుంది. ఇక్కడ ఆశ్చర్యకర విషయమేమంటే! ఈ సంస్థల దాడులు, కేసులు ఉన్న అనేక మంది బిజెపి పంచన చేరి వాటి నుండి బయటపడి అధికార అందలాలు అందుకోగా, రాజీపడని మరికొందరు నేతలు దారుణమైన కేసులు, అణచివేతలతో జైలు పాలయ్యారు. లాలూ ప్రసాద్ యాదవ్, మమత బెనర్జీ, కెసిఆర్, డికెశివకుమార్, సంజయ్ రౌత్, హేమంత్ సోరెన్ తోపాటు అవినీతి వ్యతిరేక ఉద్యమం ద్వారా ఉనికి లోనికి వచ్చిన కేజ్రీవాల్‌తో సహా అందరినీ ఆ చక్రబంధంలో ఇరికించి ఆటలాడుకున్నారు. ఇదే సమయంలో తమ సంఘభావజాలం అమలులో భాగంగా ఎన్ఆర్‌సి, జమ్మూ కశ్మీర్‌లో 370 ఆర్టికల్ రద్దు, మణిపూర్ ఎడతెగని మత హింస, అయోధ్యలో రామాలయ నిర్మాణంతోపాటు హిందూ భావజాలం వ్యాప్తిలో అనేక దాడులు, ఘర్షణలకు అవకాశం కల్పించారు. ఇదే సమయంలో తమ భావజాలానికి ప్రమాదకరమని భావించిన మేధావులు, రచయితలు, ప్రజాస్వామికవాదులు అనేక మందిపై దేశద్రోహం చట్టం క్రింద, భీమా కోరేగావ్ కేసు, అర్బన్ నక్సలైట్ల పేరుతో జైలుపాలు చేశారు. ఇప్పటికీ వారంతా హక్కుల నేపథ్యం, కేవలం ప్రగతిశీల భావాలు కలిగి ఉన్న నేరానికి ఏళ్ళ తరబడి విచారణ ఖైదీలుగా జైళ్ళలో మగ్గుతుండగా, స్టాన్ స్వామి, సాయిబాబా లాంటివారు అంతిమ శ్వాస విడిచారు. ఒక రకంగా ఇటలీ, జర్మనీలో రాజకీయ పక్షాల మాదిరిగా తమ వ్యతిరేక భావజాలాన్ని గానీ, తనకు వ్యతిరేక పాలక పక్షాలను గానీ బిజెపి సహించలేకపోతుంది అనే ఆరోపణ ఉంది? ప్రజాస్వామ్య భావన పలుసందర్భాల్లో అపహాస్యం చేయబడింది? దేశంలో కీలకమైన రైతులు, కార్మికుల విషయంలో కూడా తెచ్చిన చట్టాలు తమ భావజాలానికి కనుగుణంగా ఉండడం, చివరకు రైతుల దీర్ఘకాలిక ఉద్యమానికి బిజెపి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం తలవంచక తప్పని స్థితి వచ్చింది. ఆశ్రిత పెట్టుబడిదారి వర్గాన్ని ప్రోత్సహిస్తూ వాటి వాటాల కొనుగోలు ద్వారా మీడియా సంస్థలను నియంత్రణ చేసే స్థాయికి బిజెపి చేరుకుందనే విమర్శలు ఉన్నాయి. బిజెపి ప్రాంతీయ పార్టీలను తన రాజకీయ క్రీడలో పావులుగా చేసుకొని 2024 ఎన్నికల్లో సైతం తన పాత మిత్రులు చంద్రబాబు, నితీష్ కుమార్‌లను దగ్గర చేసుకొని స్వల్ప మెజారిటీతో అధికారం మూడవసారి చేపట్టింది. మూడుసార్లు ఢిల్లీ సిఎంగా పని చేసిన కేజ్రీవాల్‌ను తీవ్రవాదుల మద్దతుదారుగా, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీని అర్బన్ నక్సలైట్ గా ముద్రవేయడం ప్రతిపక్షాలను సహించలేని అసహనం నుండి ఉద్భవించిన విమర్శలే!

# దక్షిణ కైలాసం శ్రీకాళహస్తి



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని చిత్తూరు జిల్లాలో శ్రీకాళహస్తి పట్టణం స్వర్ణముఖి నదికి తూర్పు ఒడ్డున ఉంది. ఇది దక్షిణ భారత దేశంలోనే ప్రాచీనమైన, పంచభూత లింగములలో నాల్గవ దైన వాయు లింగము గల గొప్ప శైవ పుణ్యక్షేత్రము. ఇక్కడ రెండు దీపాలలో ఒకటి ఎప్పుడూ గాలికి కదులుతూ ఉంటుంది, మరొకటి ఎల్లప్పుడు నిశ్చలముగా ఉంటుంది. పంచ భూతాలయిన భూమి, ఆకాశం, నీరు, వాయువు, అగ్ని శక్తులను పరమేశ్వరుడు తనలో నిక్షేపించు కొని, లింగాకారంగా ఆవిర్భవించాడు. కంచి క్షేత్రంలో పృథ్వీ లింగంగా, చిదంబర క్షేత్రంలో ఆకాశ లింగంగా, జంబుకేశ్వర క్షేత్రంలో జల లింగంగా, అరుణా చలంలో అగ్ని లింగంగా, శ్రీకాళహస్తిలో వాయు లింగంగా ఆవిర్భవించాడు. అందుకే శ్రీకాళహస్తీశ్వరుని పక్క నున్న రెండు దీపాలు శివలింగ ఉచ్ఛ్వాస నిశ్వాసాల వలన వచ్చే గాలికి కదులుతూ వుంటాయి. ఈ శివలింగం స్వయంభూ లింగం. శైవ క్షేత్రాలలో కల్లా అత్యుత్తమ మైంది శ్రీకాళహస్తీశ్వర క్షేత్రం. ఇక్కడి పర్వత శ్రేణులే దక్షిణ కైలాసగిరి పర్వతాలు. ఈ క్షేత్రాన్ని దక్షిణ కైలాసం అని పిలుస్తారు. పవిత్ర శ్రీకాళహస్తి క్షేత్రానికి వచ్చి, శ్రీకాళ హస్తీశ్వరుని, శ్రీ జ్ఞాన ప్రసూనాంబికా దేవిని దర్శించినంత మాత్రాన ముక్తి కలుగుతుందని ప్రశస్తి. ఆలయ దర్శనం ద్వారా చతుర్విధ పురుషార్థ సిద్ధి లభిస్తుందని భక్తుల విశ్వాసం. పాతాళ గణపతి ఉత్తరాభి ముఖునిగాను, జ్ఞాన ప్రసూనాంబ తూర్పు ముఖంగాను, కాళహస్తీశ్వరుడు పశ్చిమ ముఖంగాను దక్షిణా మూర్తి దక్షిణ ముఖం (మహాద్వారం ఎదురు) ఒక్కొక్కరు ఒక్కొక్క దిక్కునకు అభిముఖులై ఉన్నారు. క్షేత్ర పురాణ కథనాల ప్రకారం దక్షిణ కైలాస మందు వాయు లింగాకృతి గల శివలింగాన్ని కాళం అనే పేరుగల సర్పం ప్రాతఃకాల మందే మణులతో పూజిస్తూండేది. మధ్యాహ్న సమయంలో అక్కడికి వచ్చే ఏనుగు శివునికి సర్పంచే సమర్పించబడ్డ మణులను రాళ్ళుగా భావించి, వాటిని తొలగించి తన తొండంతో తెచ్చిన నీటితో లింగానికి అభిషేకం చేసి, కమలాలతో పూజిస్తూండేది. సర్పం సమర్పించిన మణులను ఏనుగు, ఏనుగు సమర్పించిన కమలాలను సర్పం తొలగిస్తూం డేవి. తమ పూజలకు భంగం కలిగిస్తున్న వారిని కనిపెట్టి, శిక్షించాలని ఒకటి కొకటి భావించాయి. ఒకరోజు సర్పం శివలింగం వెనుక భాగాన వేచి ఉండగా, ఏనుగు ప్రతిరోజూ లాగానే వచ్చి, మణులను తొలగించి, అభిషేకం చేసి పద్మాలతో పూజిస్తూండగా సర్పం, తను సమర్పించిన మణులను తొలగించిన ఏనుగు తొండంలోకి ప్రవేశించింది. ఆ బాధను భరించలేక ఏనుగు ఘీంకారం చేస్తూ శివుని వెనుక భాగాన గల పర్వతాన్ని తొండంతో ఢీకొట్టింది. వెంటనే ఏనుగు, అదే సమయంలో తొండంలో గల సర్పం కూడా మరణించడం జరిగాయి. రెండూ ఒకేసారి రెండు జీవులూ పరమ శివునిలో ఐక్యమైనాయి. పరమశివుడు వాటి భక్తికి మెచ్చి వరం కోరుకోమనగా, అవి, ఆ వాయులింగం తమ పేరున ప్రసిద్ధి చెందాలని కోరుకున్నాయి. మొదట 'శ్రీ' అనే పేరు గల సాలీడు శివ సాయుజ్యం పొందడం, తర్వాత కాళం, హస్తి శివసాయుజ్యం పొందినందున, వాటి కోరికపై పరమేశ్వరుడు వెలసిన వాయులింగాన్ని 'శ్రీకాళ హస్తీశ్వరుడు' అని, ఆ క్షేత్రం దక్షిణ కైలాసానికి బదులుగా 'శ్రీకాళహస్తి' అని పిలువబడు తుందని కైలాస నాథుడు అనుగ్రహించినట్లు పురాణాలు స్పష్టం చేస్తున్నాయి. క్రీ.శ. 12వ శతాబ్దంలో రాజేంద్ర చోళుడు అనే రాజు శ్రీకాళహస్తీశ్వర ఆలయాన్ని నిర్మించినట్లుగా చారిత్రక ఆధారాలున్నాయి. రాజేంద్ర చోళుని పాలన 13వ శతాబ్దంలో ముగిసిన తర్వాత, విజయ నగర రాజులైన సాళువ రాజు, శ్రీకృష్ణదేవ రాయలు, శ్రీకాళ హస్తి జమిందారుల హయాంలో ఈ దేవాలయం అనేకవిధాలుగా అభివృద్ధి చెందినట్లు చెపుతారు. తరువాత చోళులు పదకొండవ శతాబ్దంలో పల్లవులు నిర్మించిన పాత దేవాలయాన్ని మెరుగు పరచడం జరిగింది. ఒకటవ కులోత్తుంగ చోళుడు ప్రవేశ ద్వారం వద్దగల దక్షిణ గాలి గోపురాన్ని, మూడవ కులోత్తుంగ చోళుడు ఇతర ఆలయాలను నిర్మించారు. క్రీస్తు శకం 12వ శతాబ్దానికి చెందిన వీరనరసింహ యాదవరాయ అనే రాజు ప్రస్తుతం ఉన్న ప్రాకారాలను, నాలుగు ద్వారాలను కలిపే గోపురాలను నిర్మించాడు. క్రీస్తుశకం 1516 విజయనగర చక్రవర్తి శ్రీకృష్ణదేవ రాయల రాతిపై చెక్కించిన రచనల ఆధారంగా ఆయన1516 వ సంవత్సరంలో గజపతులపై విజయానికి సూచనగా వంద స్తంభాలు కలిగిన మంటపం, అన్నింటికన్నా తూర్పు పడమర దిక్కుల వైపుకు ఉన్న ఎత్తైన గాలి గోపురాన్ని నిర్మించినట్లు తెలియ జేస్తుంది. క్రీస్తుశకం 1529 అచ్యుత రాయలు తన పట్టాభిషేక మహోత్స వాన్ని ముందు ఇక్కడ జరుపుకొని తరువాత తన రాజధానిలో జరుపు కొన్నాడు. ఈ ఆలయంలో ప్రధానంగా రాహు కేతు సర్ప దోష నివారణ పూజలు విశేషంగా జరుగుతాయి. దేశం నలు మూలల నుంచి వచ్చిన భక్తులు ఇక్కడ తమ దోష నివృత్తి కావించు కుంటారు. రుద్రాభిషేకం, పాలాభిషేకం, పచ్చ కర్పూరాభిషేకం మొదలైన పూజలు కూడా జరుగు తాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా పలు సేవలు నిర్వహించ నున్నారు. ఈ ఏడు శివరాత్రి ఉత్సవాలు ఫిబ్రవరి 21న భక్త కన్నప్ప ధ్వజారోహణం, 22 న స్వామివారి ధ్వజారోహణం, 23 రెండవ తిరునాళ్లు (భూత రాత్రి), 24వ తేదీ మూడవ తిరునాళ్లు (గంధర్వ రాత్రి), 25 (నాగరాత్రి) నాలుగవ తిరునాళ్లు, 26 న మహాశివరాత్రి, నంది సేవ, లింగోద్భవం, 27 న ( రాత్రి) రథోత్సవం (ఉదయం), బ్రహ్మరాత్రి, తెప్పోత్సవం, 28న శివపార్వతుల కల్యాణం. (స్కంద రాత్రి), 1న సభాపతి కల్యాణం (ఆనంద రాత్రి), 2న గిరి ప్రదక్షిణ. (రుషి రాత్రి), 3 న తీర్థవారి, ధ్వజావరోహణం, 4: పల్లకీ సేవ (రాత్రి), 5న ఏకాంత సేవ, 6 న నిత్యోత్సవం, అభిషేకం నిర్వహించ నున్నారు. బ్రహ్మోత్సవాలకుహాజరయ్యే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు ఆలయ అధికారులు చర్యలు చేపట్టారు. శివరాత్రి రాత్రి రోజున లింగోద్భవం జరుగుతుందని, భక్తులందరికి దర్శన భాగ్యం కల్పిస్తున్నట్లు వెల్లడించారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా శ్రీకాళహస్తీశ్వరుణ్ని దర్శించుకునేందుకు వచ్చే భక్తులు అందరికీ ఉచితంగా లడ్డూలు పంపిణీ చేయనున్నట్లు వివరించారు. వీఐపీల కోసం ప్రత్యేక దర్శన వేళలు అమలు చేయాలని నిర్ణయించారు. వార్షిక బ్రహ్మోత్సవాలను డ్రోన్లు, 350 నుంచి 400 కెమెరాలతో పర్యవేక్షించనున్నారు. ఫిబ్రవరి 24, 25, 26 తేదీల్లో దర్శనానికి వచ్చే మహిళలకు గాజులు, అమ్మవారి కుంకుమ ప్రసాదం, జాకెట్ అందించాలని నిర్ణయించారు. శ్రీకాళహస్తి ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి అభ్యర్థన మేరకు శ్రీకాళహస్తి ప్రజలకు ఫిబ్రవరి 27న ఆలయంలో ఉచిత దర్శన సౌకర్యం కల్పించారు. ఆధార్ కార్డు ఆధారంగా వారికి ఉచితంగా దర్శనం కల్పించనున్నారు.

# వివక్ష నిర్మూలన ద్వారానే సామాజిక న్యాయం

ప్రపంచ సామాజిక న్యాయ దినోత్సవం ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 20న నిర్వహించ బడుతుంది. చట్టపరంగా ఎలాంటి వివక్షత, తారతమ్యం లేకుండా ప్రజలందరికి సమన్యాయం జరగాలని ఐక్యరాజ్య సమితి పిలుపునిచ్చిన రోజుకు గుర్తుగా ఈ దినోత్సవం జరుపుకుంటారు. పేద రికం, నిరుద్యోగం వంటి సమస్యల ను అధిగమించడానికి చేయవల సిన కృషికోసం ప్రపంచ సామాజిక న్యాయ దినోత్సవం జరుపు కోవాలన్న ప్రతిపాదనను 2007, నవంబరు 26న జరిగిన ఐక్యరాజ్య సమితి ఐక్యరాజ్య సమితి సర్వసభ్య సమావేశం, ఎ/ఆర్ఈఎస్/62/10 ద్వారా తీర్మానించగా 2009, ఫిబ్రవరి 20న తొలిసారిగా ప్రపంచ సామాజిక న్యాయ దినోత్సవం జరుప బడింది. ఐక్య రాజ్య సమితి, 2007 నవంబర్ 26నాటి సర్వ సభ్య సమావేశంలో ప్రధానంగా పేదరిక నిర్మూలన, అందరికీ పని, ప్రజలం దరి పూర్తి సమానత్వం, సంక్షేమ స్థాపన ప్రధానాంశాలుగా సమావేశం చర్చించింది. సామాజిక న్యాయాన్ని ప్రోత్సహించ వలసిన అవసరాన్ని గుర్తించి పేదరికం, లింగ సమాన త్వం, నిరుద్యోగం, మానవ హక్కు లు, సామాజిక రక్షణ వంటి అనేక సమస్యలను పరిష్కరించేందుకు ప్రయత్నించడం, అంతర్జాతీయంగా వివిధ దేశాల మధ్య స్నేహ బాంధ వ్యాలు ఏర్పాటుచేయడం, సామరస్య వాతావరణం సాధించడం, వివిధ దేశాలమధ్య సమాన ప్రాతిపదికపై సంబంధాలు నెలకొల్ప డంటీ విలువలు, స్వేచ్ఛ, వ్యక్తి గౌరవం, భద్రత, ఆర్థిక సామాజిక పురోభివృద్ధి వంటి ప్రాథమిక అంశాల విషయంలో ఎటువంటి వివక్షత పాటించకుండా సామాజిక న్యాయం అమలయ్యేలా చూడడం తదితర అంశాలపై విస్తృత స్థాయిలో చర్చించారు. ఫలితంగా ఆ సమావేశంలో మొదటిసారిగా సామాజిక న్యాయంకు సంబంధించి సూత్రాలను రూపొందించింది. అన్ని సభ్య దేశాలు ఖచ్చితంగా వాటిని అమలు చేస్తామని ప్రతిజ్ఞ చేశాయి. సామాజిక న్యాయం అనేది కేవలం నైతిక ఆవశ్యకత మాత్రమే కాదు, అది జాతీయ స్థిరత్వం, ప్రపంచ శ్రేయస్సుకు ఆధారం. మానవుడు నాగరికతకు అలవాటు పడే అవకాశాలు కలిగిన నాటి నుండి సామాజిక న్యాయ పాలన గురించి కలలు కంటున్నాడు. ప్రజలంతా సమాన అవకాశాలు కలిగి ఉండడం వారి జన్మ హక్కు. అయితే అలాంటి హక్కును అధికశాతం పొందలేక పోతున్నారు. ప్రపంచ జనాభాలో 80 శాతం మందికి సామాజిక భద్రత వర్తింపు లేదు. ముఖ్యంగా మహిళలను తమ శక్తి యుక్తులను వినియో గించుకుని, ఆర్థిక అభివృద్ధికి సమాన స్థాయిలో దోహద పడేం దుకు అనేక రూపాల్లో వున్న వివక్షత అవరోధంగా మారుతు న్నది. పర్యవసానంగా అధిక సంఖ్యలో స్త్రీ పురుషులు నిరుద్యోగులుగా ఉంటున్నారు. శ్రామిక జనాభాలో ఆశించిన స్థాయిలో శ్రమిస్తున్నప్పటికీ చాలీ చాలని ఆదాయం ద్వారా దారిద్ర్య రేఖకు ఎగువకు తమ కుటుంబాలను తీసుకెళ్ళలేక పోతున్నారు.అత్య ధిక సంఖ్యాకులైన యువ జన, స్త్రీ, పురుషులకు ఎలాంటి ఉపాధులు లేవు. నిరుద్యోగ వ్యవస్థ అసాధారణ స్థాయికి పెరిగి పోతున్నది. యువత పని లేకుండా ఉంటూ అవాంఛిత అలవాట్లకు లోనై తమ బంగారు జీవితాలను బలి పెడుతున్నారు. సామాజిక న్యాయం మానవ హక్కులు మరియు సమానత్వం అనే భావనలపై ఆధారపడింది. సామాజిక న్యాయం సాధించాలంటే మానవ హక్కులను పరిరక్షించి, వాటికి విలువను ఇచ్చి, ప్రతి మనిషి గౌరవాన్ని గుర్తించి, సమాన త్వం మరియు ఐకమత్యం అనే సూత్రాల ఆధారంగా సాంఘిక సమానత్వ సమాజ స్థాపన జరగాలి. అన్ని రకాల మానవ దోపిడీ వ్యక్తీకరణలను అణచి వేయాలి. యువజన స్త్రీ పురుషుల ఉపాధి లేమితో పాటు నానాటికీ పెరిగిపోతున్న బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించే చర్యలు గైకొనాలి. అలాగే బలవంతపు చాకిరీ, ఉపాధి లేమి, స్త్రీ పురుషులు మానవ అక్రమ రవాణా, దారి ద్ర్యం, ఉచ్చులనుండి విముక్తి కలిగించాలి. ప్రతి పౌరునికి జీవనాధారం అంటే సముచిత ఉపాధి కల్పించాలి. ఉపాధి అవకాశాలు కల్పించాలి. పని ప్రదేశాల్లో మౌలిక హక్కులను పరిరక్షించాలి..సామాజిక న్యాయం సాకారం కావాలంటే... పేదరిక నిర్మూలనకు, ప్రజలకు పూర్తి ఉపాధి మరియు మంచి పనిని అందించడానికి, స్త్రీ పురుషులకు సమాన హక్కులను సాధించడానికి, అలాగే అందరికీ సామాజిక సంక్షేమం మరియు సామాజిక న్యాయాన్ని అందించ డానికి పాలక వర్గాలు కృషి సల్పాలి.

